అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 26 మార్చి 2025 పేజీలు : 04

నలుగురు అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

- రూ.16 లక్షల విలువ చేసే 18 ద్విచక్రవాహనాలు స్వాధీనం - వివరాలు వెల్లడించిన అదనపు ఎస్పి డి.వి రమణమూర్తి

వివరాలు వెల్లడిస్తున్న అదనపు ఎస్పి డి.వి రమణమూర్తి

స్వాధీనం చేసుకున్న బైకులను చూపుతున్న పోలీసులు

అనంతపురం కలెక్టరేట్, మార్చి 25 ప్రభాతవార్త

నలుగురు అంతర్ జిల్లా దొంగల ముఠాను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి దాదాపు 16 లక్షల రూపాయల విలువ చేసే 18 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు ఎస్పి డి.వి రమణమూర్తి తెలిపారు. జిల్లా ఎస్పి పి.జగదీష్ ఆదేశాల మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అదనపు ఎస్పి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా కేంద్రంలోని పవన్‌నగర్‌కు చెందిన వనరస జితేంద్ర, ఇందిరాగాంధీనగర్‌కు చెందిన షేక్‌తోహీద్, సత్యసాయి జిల్లా కదిరి మండలం ముత్యాల చెరువు గ్రామానికి చెందిన నల్లనాచప్పగారి గణేశ్, నూర్‌మహమ్మద్‌లు ముఠాలుగా ఏర్పడి వేర్వేరుగా గతంలో చోరీలకు పాల్పడేవారన్నారు. దురలవాట్లకు బానిసలై సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆశతో దొంగతనాలకు పాల్పడేవారన్నారు. ఇప్పటివరకు వీరిపైన అనంతపురం టూటౌన్, త్రీటౌన్, రూరల్ పోలీస్‌స్టేషన్లలో 8 కేసులు నమోదయ్యాయన్నారు. వీరిలో కొంతమంది మోటర్ బైకుల మెకానిక్‌లుగా మరి కొంతమంది వాహన డ్రైవర్లుగా అనుభవం వుండడంతో బైక్‌లకు వున్న లాకులను వారి టాలెంట్‌తో సులభంగా ఇరగ్గొట్టి వాహనాలు తీసుకెళ్లి అమ్ముకునేవారన్నారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ డిఎస్పి వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అనంతపురం సిసిఎస్, అనంతపురం వన్ టౌన్, త్రీటౌన్ సి.ఐలు ఇస్మాయిల్, జైపాల్‌రెడ్డి, రాజేంద్రనాథ్‌యాదవ్, శాంతిలాల్, హెడ్ కానిస్టేబుళ్లు చంద్రశేఖర్, వెంగప్ప, మక్బూల్‌బాష, శ్రీధర్‌మూర్తి, కానిస్టేబుళ్లు రంజిత్, బాలకృష్ణ, షామీర్, ఎర్రిస్వామి, రమేశ్, మనోహర్, ప్రభులు ప్రత్యేక బృందంగా ఏర్పడి రాబడిన సమాచారం మేరకు అనంతపురం లోని ఫంక్షన్ హాల్ వద్ద ఈ నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 16 లక్షల రూపాయల విలువ చేసే 18 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చాకచక్యంగా దొంగలను పట్టుకున్న సిబ్బందిని జిల్లా ఎస్పి ప్రత్యేకంగా అభినందించారని అడిషనల్ ఎస్పి తెలియచేశారు.

మొండి బకాయిదారుల పన్ను వసూళ్లకు రాజకీయ గ్రహణం..!

- ❖ ఒత్తిడులను అధిగమించి గత ఏడాది కంటే అదనంగా వసూళ్లు
- ❖ ఈ నెలలోనే రూ.5.5కోట్లు వసూళ్లు
- ❖ ఓ వైపు కూటమి ప్రభుత్వం.. మరోవైపు ప్రతిపక్ష పాలన...
- ❖ పన్నుల వసూళ్లపై సమన్వయంతో ముందుకెళుతున్న కమిషనర్ బాలస్వామి

అనంతపురం మార్చి25 ప్రభాతవార్త

మొండిబకాయిదారుల పన్ను వసూళ్లకు నగరంలో రాజకీయ గ్రహణం చోటుచేసుకోంటోంది. అయినప్పటికీ ఒత్తిడులను అధిగమించి గత ఏడాది వసూళ్లతో పోల్చితే ఈ ఏడాది అధికంగానే వసూళ్లు వచ్చాయి. కేవలం ఈ మార్చి నెలలోనే ఇప్పటివరకు దాదాపు రూ.5.5కోట్లు వసూళ్లు అయ్యాయి. ఓ వైపు అధికారంలో కూటమి ప్రభుత్వం వుండగా మరోవైపు పాలకవర్గాలు ప్రతిపక్ష పార్టీలో కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ పాలకుల ఇరువురి నడుమ ఒత్తిడులను అధిగమించి నగరపాలక సంస్థలో బకాయి వున్న పన్నుల వసూళ్లపై సమన్వయంతో కమిషనర్‌గా బాలస్వామి బాధ్యతలు స్వీకరించి రెండు నెలలు కూడా పూర్తికాకపోయినప్పటికీ తనదైన శైలిలో ముందుకు వెళుతూ వసూళ్లపై పట్టుబిగించారని చెప్పవచ్చు. వివరాల్లోకి వెళితే..

దీర్ఘకాలికంగా గృహ, వ్యాపార, నీటికొళాయిల పన్నులు చెల్లించకుండా మొండిగా వ్యవహరించే వారిపట్ల ప్రస్తుత కూటమి ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించి సంబంధిత మున్సిపల్‌శాఖకు ఆదేశాలు జారిచేయడంతో పాటు సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. పన్నులు వసూళ్లు చేస్తే అభివృద్ధికి బాటలు వేయవచ్చని, అదేవిధంగా గత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అనుసరించే సిఎఫ్ఎంఎస్ విధానానికి స్వస్తి చెప్పి ఆయా నగర, పురపాలక సంస్థలకు వచ్చే ఆదాయ వనరులను వారే అభివృద్ధికి వినియోగించుకునేలా చర్యలు తీసుకునేలా స్వయం ప్రతిపత్తి కల్పిస్తున్నట్లు కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు పలుమార్లు బహిరంగంగా ప్రకటనించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు మొండిబకాయిలను వసూళ్లు చేయడంలో కఠినంగా వ్యవహరించాలని ఆయా కమిషనర్లకు కౌన్సిల్ సమావేశాల్లో సూచించిన విషయం తెలిసిందే. అయితే ఈ క్రమంలోనే ప్రస్తుత కమిషనర్, నగరపాలక సంస్థలోని రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులను బృందాలుగా ఏర్పాటు చేసి నగరంలో మొండి బకాయిదారుల ఇళ్లు, షాపులు వద్దకు వెళ్లి బకాయి పన్ను చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. బకాయిలు చెల్లించకుంటే కొళాయి కనెక్షన్‌లు కట్ చేస్తామని ఓవైపు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయితే ఈ బృందాలకు ఓ వైపు కూటమి ప్రభుత్వ ప్రజా ప్రజాప్రతినిధుల అనుచరులుగా వార్డుల్లో చలామణి అవుతున్న ఛోటా నాయకులు, అదేవిధంగా పాలకవర్గంలో వున్న కొందరు కౌన్సిల్ సభ్యులు సిఫారసు చేస్తూ వసూళ్లకు ఆటంకం కల్గిస్తున్నట్లు ఆరోపణలు తీవ్రంగా వున్నాయి. ఒక్కొక్కరు వ్యాపార సముదాయాలు, నీటి పన్ను రూపంలో రూ.లక్షల్లో చెల్లించకుండా ఏళ్లతరబడి వున్నారు. ఇలాంటి వారివద్దకు వెళ్లినపుడు రాజకీయ ఒత్తిడులు తప్పడంలేదని వసూళ్లకు వెళ్లే బృందాలు కార్యాలయంలో చర్చించుకోవడం కనిపించింది. ఓ వైపు ప్రభుత్వ ఒత్తిడులతో కమిషనర్లు సతమతమౌతూ ఈ బృందాలపై ఒత్తిడి తేవడంతో అందులోనూ ఎండ తీ వ్రతను సైతం లెక్కచేయకుండా విధులను నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు ఈ రాజకీయ ఒత్తిడులు వసూళ్లకు శాపంగా మారిందని చెప్పుకోవచ్చు. అయితే గత ఏడాది అధికారంలో వున్న ప్రస్తుతం పాలకవర్గం మొండి బకాయిలు వసూళ్లు చేయడంలో నిర్లక్ష్యం వహించిందని కూడా చెప్పవచ్చు. ఎందుకంటే ఈ ఏడాది కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ స్థానిక సంస్థలైన నగర, పురపాలక సంస్థలో పాలన అప్పటి వైఎస్ఆర్‌సిపి పాలకవర్గాలే కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో శాసనసభ్యులకు కూడా నగర, పట్టణాల్లో తమదైన పట్టు సాధించడానికి ఇబ్బందికరంగా వుంటుంది. అయిన్పప్పటికీ కూటమి ప్రభుత్వ ప్రజాప్రతి నిధులు మొండిబకాయిదారుల పట్ల కఠినంగా వ్యవహరించాలని కౌన్సిల్ సమావేశాల్లో చెపుతున్న , స్థానిక సంస్థల పాలకులు మాత్రం ఎక్కడా పన్నులు చెల్లించాలని బహిరంగంగా చెపుతున్న దాఖలాలు కనబడలేదు. ఇలాంటి తరుణంలో ప్రస్తుతం నగరపాలక సంస్థలో అసిస్టెంట్ కమిషనర్, కార్యాలయ కార్యదర్శి వంటి కీలక పోస్టులు ఖాళీగా వుండగా ప్రస్తు డిపూ్యటి కమిషనర్ రెండు, మూడు నెలల్లో పదవీ విరమణ చేయనున్నారు. ఈయన కూడా ప్రారంభంలో పన్ను వసూళ్లకు వీధుల్లో తిరిగి ఎండ వేడిమికి వయస్సు సహకరించక అనారోగ్యంతో ఆసుపత్రి పాలై, ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఇలాంటి పరిస్థితిలో కమిషనర్‌గా బాలస్వామి బాధ్యతులు స్వీకరించిన ఒకటిన్నర నెలలోనే ఉద్యోగులను సమన్వయం చేసుకుని, రాజకీయ ఒత్తిడులను అధిగమించి తమదైన శైలిలో మందుకు అడుగులు వేస్తూ గత ఏడాది కంటే అధికంగా పన్నులు వసూళ్లు చేయడం హర్షించదగ్గ విషయం. అంతేకాకుండా కేవలం ఈ నెల ప్రారంభం అంటే 25రోజుల్లోనే రూ.5కోట్లు గృహ, వ్యాపార సముదాయ పన్నులు, రూ.60లక్షలు నీటి కొళాయి పన్ను వసూళ్లు చేశారంటే ఈ బృందాలు ఏవిధంగా కృషి చేశాయన్నది మనకు స్పష్టమౌతుంది.

నగరంలో 58,760 నివాస గృహాలు, వ్యాపార సముదాయాలు వుండగా, వీటికి 35,670 నీటికొళాయి కనెక్షన్లు వున్నాయి. వీటికి సంబంధించి పన్ను వసూళ్లు ఇలా వున్నాయి.

2023-24కు సంవత్సరమునకు సంబంధించి గృహ,వ్యాపార సముదాయ పన్ను దాదాపు రూ.60కోట్లు(డిమాండ్) వసూళ్లు చేయాల్సిండగా, రూ.23.15 కోట్లు చేసి 39శాతంగా నమోదైంది. అదేవిధంగా నీటి పన్ను 19.50 కోట్లు (డిమాండ్) వసూళ్లు చేయాల్సింటే కేవలం రూ.3.07 కోట్లు చేసి 16శాతంగా వుంది. ఈ పరిస్థితిలో ప్రస్తుత 2024-25 సంవత్సరంకు సంబంధించి గృహ, వ్యాపార సముదాయాల పన్ను రూ.72.62 కోట్లు (డిమాండ్) వసూళ్లు చేయాల్సిండగా రూ.31 కోట్లు చేసి 43శాతం నమోదైంది. అలాగే నీటి పన్ను రూ.15.05కోట్లు (డిమాండ్)వసూళ్లుండగా రూ.4.51కోట్లు చేసి 30శాతం నమోదైంది. అదేవిధంగా ఖాళీ స్థలాల పన్ను (డిమాండ్) వసూళ్లు 2023-24లో రూ.8.18 కోట్లు వుండగా రూ.1.56లక్షలు మాత్రమే చేసి 19శాతం నమోదు కాగా, 2024-25కు రూ.11 కోట్లు (డిమండ్) వసూళ్లు చేయాల్సిండగా రూ.2.5కోట్లు చేసి 22శాతంగా నమోదైంది. ఈ ఏడాదికి సంబంధించి మరో 6రోజులు పన్ను చెలి ంచడానికి గడువు ఇంకా వుంది. ఈ గడువులో మరో రెండు రకాల పన్నులు కలిసి మరో కోటి రూపాయలకు పైగా వసూళ్లు అయ్యే అవకాశం వుంది.

కంబదూరు ఎంపీపీ...ఎన్నికపై ఉత్కంఠ !

- ఈ నెల 27 న జరిగే ఎంపీపీ ఎన్నికకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- మండల పరిషత్లో వైసీపీకి పూర్తి మెజారిటీ - విహార యాత్రలో ఉన్న వైసీపీ ఎంపీటీసీ సభ్యులు
- ఒక్క ఎంపీటీసీ కూడా లేని టిడిపి పార్టీ ఎంపీపీ కుర్చీ కోసం తీవ్ర ప్రయత్నాలు
- వైసీపీ ఎంపీటీసీలకు టిడిపి భారీ ఆఫర్లు?

మండల ప్రజా పరిషత్ కార్యాలయం, ఇన్‌సెట్‌లో కురుబ లక్ష్మీదేవమ్మ (ఫైల్ ఫోటో)

కంబదూరు, మార్చి25, ప్రభాతవార్త

కంబదూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 27న జరిగే ఎంపీపీ ఎన్నికపై ఉత్కంఠ కొనసాగుతోంది. తలారి తిమ్మరాజమ్మ రాజీనామాతో ఖాళీ అయిన కంబదూరు మండలం ఎంపీపీ పదవికి గురువారం రాజ్యాంగ బద్ధంగా ఎన్నిక నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం రాళ్ల అనంతపురం ఎంపీటీసీ సభ్యులు కురుబ లక్ష్మీదేవమ్మ ఇన్ ఛార్జ్ ఎంపీపీగా వ్యవహరిస్తున్నారు. బీసీ కురుబ సామాజిక వర్గానికి చెందిన లక్ష్మీదేవమ్మనే కంబదూరు మండల నూతన ఎంపీపీగా ఎన్నుకుంటారని పార్టీ వర్గాల సమాచారం. మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలు ఉండగా గత ఎన్నికల్లో 15 స్థానాలో వైసిపీ అభ్యర్థులు గెలుపొందారు. అయితే వీరిలో ఆకుల గంగప్ప అనే ఎంపీటీసీ సభ్యులు అనారోగ్య కారణాలతో మరణించగా 14 మంది ఎంపీటీసీ సభ్యులుగా కొనసాగుతున్నారు. ఇప్పటికే మండల పరిషత్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజారిటీ ఉంది. రేపు జరిగే ఎంపిపి ఎన్నికల్లో 14 మంది ఎంపీటీసీ సభ్యుల్లో 2/3 వంతు చేతులెత్తి నూతన ఎంపీపీనీ ఎన్నుకోవాల్సి ఉంది . అయితే గత ఎన్నికల్లో ఒక్క ఎంపీటీసీ సీటు కూడా దక్కించుకోని టిడిపి పార్టీ ఎంపీపీ కుర్చీ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ 14 మంది ఎంపీటీసీల్లో ఇద్దరు ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అంటి ముట్టినట్టుగా ఉన్నట్లు ఆ పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు. ఎలాగైనా వైసీపీకి చెక్ పెట్టేందుకు అధికార టిడిపి పార్టీ వైసీపీ ఎంపీటీసీలకు భారీ ఆఫర్లను ప్రకటించినట్లు రాజకీయ వర్గాల్లో వార్తలు చెక్కర్లు కొడుతున్నాయి . దీంతో అలెర్ట్ అయిన వైసీపీ ముఖ్య నేతలు 12 మంది ఎంపీటీసీలను విహారయాత్రకు తీసుకెళ్లి అక్కడ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. 12 మంది ఎంపీటీసీ సభ్యులతో ఇన్ ఛార్జ్ ఎంపీపీ సభ్యులు నేరుగా విహారయాత్ర నుంచి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగే ఎంపీపీ ఎన్నిక కార్యక్రమంలో పాల్గొంటారని విశ్వసనీయ సమాచారం. ఇక వైస్ ఎంపీపీగా పాలూరు ఎంపీటీసీ శ్రీదేవి నీ తిరిగి ఎన్నుకునే అవకాశం కల్పిస్తోంది.ఏయే వైసీపీ ఎంపీటీసీలు టిడిపి పార్టీలో చేరునున్నారు ఎంతమంది ఎంపీటీసీ సభ్యులు వైసిపిపీ మద్దతుగా నిలువనున్నారు అనే ఉత్కంఠకు తెరపడాలంటే రేపటి వరకు వేచి చూడాల్సిందే.

నాలుగు నెలలుగా కోడిగుడ్లు బిల్లులు పెండింగ్...!

- చిక్కి బిల్లులు కూడా మూడు నెలలుగా - యండిఎం వర్కర్లకు గౌరవ వేతనాలు కూడా - తెలిసినా పట్టించుకోని జిల్లా విద్యాశాఖ
- మూడు నెలలుగా కుకింగ్ కాస్ట్ బిల్లులు పెండింగ్ - లబోదిబోమంటున్న కోడిగుడ్లు,చిక్కి కాంట్రాక్టర్లు, యండిఎం వర్కర్లు, నిర్వాహకులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 25 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు సరఫరా చేస్తున్న కోడిగుడ్లకు, చిక్కిలకు గత కొన్ని నెలలుగా నాలుగు నెలలుగా బిల్లులు చెల్లించడంలేదు. దీంతో సంబంధిత కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్నారు.

అనంతపురం జిల్లాలో 1692 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 1వ తరగతి నుండి పదో తరగతి వరకు 1,80,324 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులకు వారానికి ఆరు రోజులు కోడిగుడ్లు, రోజు మారిచి రోజు మూడు రోజులు చిక్కి ఇవ్వాలని ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంలోని మెనూలో నిబంధన పెట్టింది. ఆ విధంగా కోడిగుడ్లు, చిక్కిలు సరఫరా చేయడానికి ప్రభుత్వం టెండర్లను పిలిచి కాంట్రాక్టర్లను ఎంపిక చేసింది. ప్రభుత్వం కాంట్రాక్టర్లకు ఒక కోడిగుడ్డుకు దాదాపు రూ.5 రుపాయిలు, ఒక కేజీ చిక్కిలకు రూ.157 రుపాయిలను చెల్లిస్తుంది. ఆ విధంగా ప్రభుత్వం ప్రతి నెల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సి వుంది. కానీ కోడిగుడ్లకు సంబంధించి గత ఎడాది నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి బిల్లులు మంజూరు చేయలేదు. అందులో మూడు నెలల బిల్లులు ఆర్‌బిఐలో పెండింగ్ ఉన్నాయని, ఫిబ్రవరి నెలకు సంబంధించి కేవలం 15 మండలాలకు మాత్రమే బిల్లులు పెట్టామని విద్యాశాఖ అధికారులు చెబుతుండటం గమనార్హం. అంతే కాకుండా చిక్కిలకు సంబంధించి గత ఎడాది డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి మూడు నెలలుగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. అందులో రెండు నెలలకు సంబంధించిన బిల్లులు ఆర్‌బిఐలో ఉన్నాయని, ఫిబ్రవరి నెలకు బడ్జెట్ లేదని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. కోడిగుడ్లకు ఒక నెలకు బిల్లు రూ.1,51,31,172లు అవుతుంది. చిక్కిలకు ఒక నెలకు బిల్లు

రూ.60,71,925లు అవుతుంది. అలా కోడిగుడ్లకు నాలుగు నెలలు, చిక్కిలకు మూడు నెలలకు కలిపి మొత్తం దాదాపు రూ.8 కోట్లు బిల్లులు పెండింగ్ ఉండటంతో కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్నారు. గత కొన్ని నెలలుగా బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చి సక్రమంగా కోడిగుడ్లు, చిక్కిలను సరఫరా చేస్తున్నామని, అయితే విద్యాశాఖ అధికారులు మాత్రం కోడిగుడ్లుకు నాలుగు నెలలు, చిక్కిలకు మూడు నెలలుగా బిల్లులు చెల్లించలేదని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

యండిఎం బిల్లులు కూడా పెండింగ్ :

జిల్లా వ్యాప్తంగా 3716 మంది యండిఎం వర్కర్లు పనిచేస్తున్నారు. వీరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నెలకు రూ.3 వేలు గౌరవ వేతనం చెల్లిస్తుంది. అందులో రూ.1000లు ఫిబ్రవరి వరకు చెల్లించారు. కానీ మిగిలిన రూ.2వేలు గౌరవ వేతనం గత ఎడాది డిసెంబర్ నుండి ఫిబ్రవరి వరకు చెల్లించలేదు. దీంతో వర్కర్లు లబోదిబోమంటున్నారు. మరో ఐదు రోజుల్లో మార్చి నెల కూడా పూర్తి అవుతుంది. ఈనెల 30,31 తేదీలలో పండుగలు ఉన్నాయి. కనీసం అప్పటి లోపు అయినా జీతాలను ఖాతాల్లో జమ చేస్తారా? లేదా? అని ఆందోళన చెందుతున్నారు. అలాగే 9-10 తరగతుల పాఠశాలలకు డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి మూడు నెలలు కుకింగ్ కాస్ట్ పెండింగ్‌లో ఉన్నాయి. మరో ఐదు రోజుల్లో మార్చి నెల కూడా పూర్తి అవుతోంది. దీంతో దాదాపు నాలుగు నెలలుగా కుకింగ్ కాస్ట్ బిల్లులు చెల్లించకపోవడంతో ఏజెన్సీ నిర్వాహకులు లబోదిబోమంటున్నారు. పేద విద్యార్థులను పస్తులు పెట్టకూడదనే ఆలోచనతో ఆఖరికి అప్పులు చేసి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతున్నామని , కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కుకింగ్ కాస్ట్ బిల్లులను వెంటనే చెల్లించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

త్వరలోనే అన్ని బిల్లులు చెల్లిస్తాం
డీఈవో ఎం.ప్రసాద్ బాబు

కోడిగుడ్లకు సంబంధించి నవంబర్, డిసెంబర్, జనవరి మూడు నెలలతో పాటు ఫిబ్రవరి నెలలో 15 మండలాలకు తయారు చేసిన బిల్లులు ప్రస్తుతం ఆర్‌బిఐలో పెండింగ్‌లో ఉన్నాయి. మిగిలిన మండలాలకు బడ్జెట్ లేదు. బడ్జెట్ వచ్చిన వెంటనే బిల్లులు చెల్లిస్తాం. అలాగే చిక్కిలకు సంబంధించి డిసెంబర్, జనవరి నెలల బిల్లులు ఆర్‌బిఐలో ఉన్నాయి. ఫిబ్రవరి నెలకు బడ్జెట్ లేదు. బడ్జెట్ వచ్చిన వెంటనే బిల్లులు చెల్లిస్తాం. అలాగే ఎండిఎం వర్కర్లకు సంబంధించి రూ.1000లు గౌరవ వేతనం ఫిబ్రవరి వరకు చెల్లించాము. రూ.2 వేలు గౌరవ వేతనాలు డిసెంబర్, జనవరి నెలల బిల్లులు ఆర్‌బిఐలో పెండింగ్‌లో ఉన్నాయి. ఫిబ్రవరి నెలకు బడ్జెట్ లేదు. బడ్జెట్ వచ్చిన వెంటనే బిల్లులు చెల్లిస్తాం. అలాగే 9-10వ తరగతుల పాఠశాలలకు డిసెంబర్, జనవరి నెలల కుకింగ్ కాస్ట్ బిల్లులు ఆర్‌బిఐలో ఉన్నాయి. ఫిబ్రవరి నెలకు బడ్జెట్ లేదు. బడ్జెట్ వచ్చిన వెంటనే మిగిలిన బిల్లులు చెల్లిస్తాం.

బయోమెడికల్ రంగానికి కొత్త దారి చూపుతున్న మేవి యాప్

- అనంత బిడ్డ మధుసూదన్‌రెడ్డి కృషి ఫలితం - పలు దేశాల నుంచి స్పందన
- బయో మెడికల్ రంగంలో సరికొత్త విప్లవం

అనంతపురం, మార్చి 25, ప్రభాతవార్త బ్యూరో

మధుసూదన్‌రెడ్డి

ఆధునిక యుగంలో టెక్నాలజీ అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులను తెచ్చిపెడుతోంది. ఈ నేపథ్యంలో బయోమెడికల్ ఇంజినీరింగ్ రంగానికి మేవీ అనే మొబైల్ యాప్ నూతన దిశను సూచిస్తోంది. బయోమెడికల్ ఇంజినీర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఈ యాప్, ప్రపంచవ్యాప్తంగా నిపుణులను, ఉద్యోగ అవకాశాలను, తాజా టెక్నాలజీ నవీకరణలను ఒకేచోట అందుబాటులోకి తీసుకువస్తోంది. ఇప్పటికే పలు దేశాల నుంచి స్పందన కనిపిస్తోంది.. ఈ యాప్ బయో మెడికల్ రంగంలో సరికొత్త విప్లవానికి శ్రీకారం చుడుతోంది.. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం మండలం చిగిచెర్ల గ్రామానికి చెందిన బయన్న గారి మధుసూదన్ రెడ్డి అనే ఇంజనీరింగ్ నిపుణుడు యాప్ ను తయారు చేయడం విశేషం.. తాను తయారుచేసిన ఈ యాప్ బయో మెడికల్ రంగంలో రాబోయే రోజుల్లో విప్లవం సృష్టిస్తుందని, ఈ యాప్ ఎందరికో ఉపయోగమని యాప్ గురించి ఈ క్రింది విధంగా ప్రభాతవార్త ప్రతినిధికి వివరించారు. ఇతర వివరాలకు 88866 88864 సెల్ నెంబర్‌కు సంప్రదించగలరు.

రెడ్లు మధ్యలో ఫ్యాక్షన్ చిచ్చు రేపొద్దు.. సునీతమ్మా..

- నీవు ఏమి తింటున్నావో.. నేనూ అదే తింటున్నా.. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు
- తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఘాటు విమర్శలు

అనంతపురం సిటీ, మార్చి 25 ప్రభాతవార్త

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

మీ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రశాంతంగా, పచ్చగా ఉన్న గ్రామాలలో రెడ్ల మధ్య ఫ్యాక్షన్ చిచ్చు రేపొద్ద పరిటాల సునీతమ్మా..అని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హెచ్చ రించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాప్తాడు మండలం కొత్తపల్లి మోహన్‌రెడ్డిపై జరిగిన దాడి ఘటనపై మాట్లాడుతూ.. దాడి ఘటన కేవలం భూ వివాదానికి సంబంధించిన విషయం మాత్రమేనని ఇందులో పార్టీలకు సంబంధం లేదని పోలీసు విచారణలోనే స్పష్టమైందన్నారు. గతంలోనే ఎస్సీ కుటుంబం నుంచి చింతపంటి సుధాకర్‌రెడ్డి, దివాకర్‌రెడ్డిలు ఆత్మకూరు మండలం వట్టిపల్లిలో 26 సెంట్ల భూమిని కొనుగోలు చేసి వారి ఆధీనంలోనే ఆభూమిని వినియోగించుకుంటున్నార న్నారు. అయితే వైసిపిలో ఉంటూ గత ఎన్నికల సమయంలో టిడిపిలోకి చేరిన కొత్తపల్లి మోహన్‌రెడ్డి, ఆ భూమికి సంబంధించి వివాదంలో జోక్యం చేసుకుని పరిటాల సునీత సోదరుడు మురళీ ప్రోత్సాహంతో భూ వివాదంలో తలదూర్చి రూ.60 లక్షలు డిమాండ్ చేశారన్నారు. దీంతో బంధువర్గాలకు చెందిన మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డిల మధ్య వివాదం తలెత్తిందన్నారు. వివాదాన్ని ఆదిలోనే పరిష్కరించాల్సిన ఎమ్మెల్యే పరిటాల సునీత నిర్లక్ష్యం, స్వార్థం వల్ల దాడులు చేసుకునే వారకు పరిస్థితి తలెత్తిందన్నారు. మోహన్‌రెడ్డి మొన్నటి వరకు మా వెంటే ఉన్నాడని, వారి బంధువులు నేటికీ తమతోనే ఉన్నారని, అలాంటి మోహన్‌రెడ్డిపై దాడికి తామెలా ప్రోత్సహిస్తామని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత తాను ఏమి కడుపు తింటానని ప్రశ్నిస్తున్నారని, పరిటాల సునీత ఏమి తింటారో తాను కూడా అదే తింటానని మా ఊరు తర్వాత వారి ఊరు వస్తుంది కాబట్టి ఒకే నీరు రెండు ప్రాంతాలకు ప్రవహిస్తోందన్నారు. పరిటాల సునీత నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, మహిళ అనే గౌరవంతో తాము సమన్వయం పాటిస్తున్నామన్నారు. మోహన్‌రెడ్డిపై దాడి జరగకుండా ఉండాల్సి ఉందని, తాము కూడా భావిస్తున్నామన్నారు. పోలీసుల విచారణలో వాస్తవాలు ఇప్పటికే వెలుగులోకి వచ్చాయని, స్వార్థ ప్రయోజనాల కోసం గ్రామాల్లో ప్రశాంతతను భగ్నం కలిగించే కుటిల యత్నాలను ఇప్పటికైనా ఎమ్మెల్యే పరిటాల సునీత మానుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో పలువురు వైసిపి ప్రజా ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.

ఆ హత్యాయత్నం వెనుక ప్రకాష్‌రెడ్డి పాత్ర ఉంది

- మాజీ సర్పంచ్‌పై దాడిపై ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందన
- ప్రైవేటు ఆసుపత్రిలో మోహన్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే సునీత

బాధితున్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, మార్చి 25 ప్రభాతవార్త

అనంతపురం నగర సమీపంలో మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి పై జరిగిన హత్యాయత్నం వెనుక మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హస్తం ఉండొచ్చని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రుద్రంపేట సమీపంలోని మదర్‌థెరిస్సా కాలనీలో గాండ్లపర్తి కొత్తపల్లి మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి పై సోమవారం మధ్యాహ్నం హత్యాయత్నం జరిగింది. బాధితుడు నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే పరిటాల సునీత అతన్ని పరామర్శించారు. దాడి వెనుక ఉన్న ఉద్దేశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి మోహన్‌రెడ్డి తమ పార్టీలోకి వచ్చారని, దానిని మనసులో పెట్టుకుని దాడి చేసినట్లు తెలుస్తోందని సునీత అన్నారు. ఒక భూమి వ్య

సర్వేలను వేగవంతం చేయండి ఎంపిడిఓ నందకిషోర్

బ్రహ్మసముద్రం, మార్చి 25 ప్రభాతవార్త.

రికార్డును పరిశీలిస్తున్న ఎంపీడీవో

మండల కేంద్రంలోని సచివాలయంను ఎంపిడిఓ నందకిషోర్ అకస్మిక తనిఖీ నిర్వహించారు రికార్డులను పరిశీలించి సచివాలయం సిబ్బంది నిర్వహిస్తున్న సర్వేలను వేగవంతం చేసి ఈ నెల.చివరి నాటికి పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఒక్క సచివాలయ ఉద్యోగి క్రమం తప్పకుండా బయోమెట్రిక్ వేయాలని సూచించారు ఈ కార్య క్రమంలో సచివాలయం సిబ్బంది.అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ బూత్ కమిటీ కన్వీనర్ సత్యప్పను పరామర్శించిన కన్వీనర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం మార్చి 25 ప్రభాతవార్త

సత్యప్పను పరామర్శిస్తున్న కన్వీనర్ దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి పంచాయతీ గోవిందయ్యదొడ్డి గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుడు సత్యప్ప గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణాలతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కన్వీనర్ శ్రీరాములు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు గోవిందయ్య దొడ్డి గ్రామానికి వెళ్లి బూత్ కమిటీ అధ్యక్షుడు సత్యప్పను పరామర్శించిన బ్రహ్మసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు పాలబండ్ల శ్రీరాములు కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మండల క్లస్టర్ 2 ఇంచార్జ్ నాగరాజు, వేపులపర్తి గ్రామ కమిటీ అధ్యక్షుడు రుద్రప్ప, తెలుగు యువత ధనుంజయ, వెంకటేశులు, బిటిపి కుడికాలువ చైర్మన్ కుమారుడు గోవిందు, బైరసముద్రం లక్ష్మన్న, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, శివలింగ తదితరులు పాల్గొన్నారు.

డీలర్లతో సమావేశం నిర్వహించిన తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి

ప్రతి బియ్యపు కార్డులో ఉన్న లబ్ధిదారునికి ఈకేవైసీ తప్పనిసరిగా చేయించాలి-తహశీల్దారు

శెట్టూరు:, మార్చి25. ప్రభాతవార్త

ప్రభుత్వం ద్వారా అందజేసిన రేషన్ కార్డుకలిగిన ప్రతీ కుటుంభం తో బియ్యం కార్డుకు తప్పకుండా ఈకే వైసి చేయించాలని తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి డీలర్ల సమావేశంలో హెచ్చరించారు. మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు మంగళవారం రేషన్ డీలర్ల కు సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ... ప్రతీ డీలర్ ఈ నెల31లోగా ఆయా గ్రామాలలో డీలర్ పరిధిలో ఉన్న ప్రతీ కుటుంభంతోను వేలిముద్రలు వేయించి ఆకుటుంబాలకు నష్టం వాటిల్లకుండా చూడాలన్నారు.ఎందుకంటే ప్రభుత్వం అందించే ప్రతీ సంక్షేమ పథకాలు రేషన్ కార్డు ద్వారానే ముడిపడి ఉన్నాయి కావున పెండింగ్ జాబితాలో ఉన్న ప్రతి లబ్ధిదారులతో వేలిముద్రలు వేయించాలన్నారు. అలాగే ప్రతి రేషన్ డీలర్ లబ్ధిదారులకు ప్రతి నెల ప్రభుత్వం అందించే బియ్యం, చక్కెర, కంది బేడలు,ఇతర నిత్యావసర సరుకులనుఎటువంటి తేడాలు లేకుండా సంపూర్ణంగా అందించాలని ఎవరైనా మాకు అన్యాయం జరిగిందని మా దృష్టికి వచ్చినట్లైతే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీయస్డీటీ అన్సార్ మండల పరిధిలో ఉన్న రేషన్ డీలర్లు రేషన్ పంపిణీ వాహన దారులు పాల్గొన్నారు.

28న ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

కంబదూరు, మార్చి 25, ప్రభాతవార్త

ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్

కంబదూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన పలు రకాల వాహనాలను ఈ నెల అనగా మార్చి 28 (శుక్రవారం) వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్‌సిఐ సునీల్‌కుమార్ మంగళవారం ఓప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచినవారు ముందస్తుగా 3000 రూపాయలను నగదు రూపంలో చెల్లించి రశీదు పొందాలన్నారు. వాహనంకోసంవేలం పాడిన సమయంలోనే, ప్రభుత్వం నిర్ణయించిన ధర మొత్తంచెల్లించి వాహనం తీసుకెళ్లాల్సి ఉంటుందని ఆయన చెప్పారు.మరిన్ని వివరాల కోసం స్టేషన్‌లో ఉన్న సిబ్బందిని సంప్రదించాల్సి ఉంటుందని ఆయన తెలియజేశారు.

క్షయవ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..డాక్టర్ హర్షవర్ధన్

కనేకల్లు, మార్చి 25 ప్రభాతవార్త:

క్షయవ్యాధి పట్ల అవగాహన కల్పిస్తున్న డాక్టర్ హర్షవర్ధన్

క్షయవ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తగా ఉండాలని డాక్టర్ హర్షవర్ధన్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ మందులకు లొంగని క్షయవ్యాధి సోకి దీర్ఘకాల చికిత్స తర్వాత కోలుకున్న బాలలు 18 ఏళ్లలోఉ వార వివరాలను మరింత పకడ్బందీగా నమోదు చేయాలని డాక్టర్లు సూచించారు. క్షయ వ్యాధిని నయం చేయడానికి ఉపయోగించే రిఫాంపిసిన్ ఐసోనియా జిడ్‌మందులు మోదలు మోదటి శ్రేనికి చెందినవి. ఇవిరెండు లేదా వాటిలో ఒకటి పనిచేయకపోతే ఆ క్షయను మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ (ఎండిఆర్) టీబీగా వర్గీకరిస్తారు. అప్పుడు రెండో శ్రేణి మందులు చికిత్సకు ఉపయోగిస్తారన్నారు. మోదటి రెండు శ్రేణుల మందులు పని చేచయకపోతే దాన్ని ఎక్స్‌డీఆర్‌గా పరిగణిస్తారన్నారు. ఎండిఆర్ టిబి ని నయం చేడానికి 16నెలలు పడుతుందన్నారు. ఎక్స్‌డిఆర్ టిబి చికిత్సకు 27 నెలలు పడుతుందని వైధ్యులు చెప్పినంత కాలం మందులను క్రమం తప్పకుండా వాడితే ఆరు నెలల లోనే క్షయ వ్యాధి నయమవుతుందన్నారు. అలాకాకుండా నిర్లక్ష్యం చేస్తే ఎండీఆర్ ఎక్స్‌డీఆర్ టీబీ కేసులు తక్కువేనని అధ్యయనాలు తెలిపాయి. ప్రతి నలుగురిలో ముగ్గురు 16 నెలల లోనే సరైన మందులో పూర్తాగానే కోలుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డాక్టర్ హర్షవర్ధన్, సిస్టర్ సిద్దేశ్వరి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

31న పొట్టిపాడు గ్రామంలో సుంకులమ్మ దేవత రథోత్సవం

-ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య

ఉరవకొండ, మార్చి 25 ప్రభాతవార్త

వజ్రకరూరు మండలం పొట్టిపాడు గ్రామంలో వెలసిన సంకులమ్మ దేవత రథోత్సవం స్వస్తిశ్రీ విశ్వాసనామ సంవత్సరం చైత్ర శుద్ధ విదియ ఈనెల 31వ తేదీన సోమవారం సాయంత్రం 5 గంటలకు జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్టయ్య, అర్చకులు కె.మనోహర్, గ్రామ ప్రజలు మంగళవారం తెలిపారు. 31న సోమవారం ఉదయం గణపతి పూజ, అమ్మవారి మూలవిరాట్‌కు శ్రీసూక్తముచే పంచామృత అభిషేకం, కలశస్థాపన, రథ హోమం, పూర్ణాహుతి, మధ్యాన్నం 12 గంటలకు మడుగుతేరు జరుగుతుందన్నారు. రథోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఇప్పటికైనా మీ సిద్ధాంతాలు మార్చుకోండి

బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి

హిందూపురం మార్చి 25 ప్రభాతవార్త

అంజలి రమేష్ రెడ్డి

సిపిఐ పార్టీ అవలంబిస్తున్న సిద్ధాంతాలు విధానాలు భారతదేశంలో చాలా రాష్ట్రాల్లో బెడిసి కొట్టి ప్రజలు ఆ పార్టీని దూరం పెట్టారని ఇప్పటికైనా సిద్ధాంతాలు మార్చుకోవాలని భారతీయ జనతా పార్టీ హిందూపురం పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి అన్నారు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై చేసిన వ్యాఖ్యలను అంజలి రమేష్ రెడ్డి ఖండించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం ఎంతో అభివృద్ధి చెందిందని ఇతర దేశాలతో పోటీపడుతూ అగ్రగామి దేశంగా నిలిచిందని అన్నారు పీఎం కిసాన్, సన్మాన్ నిది, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు భారతదేశంలోని అన్ని మతస్తులకు అందుతున్నాయని భారతీయ జనతా పార్టీ మతపరంగా చూస్తే సంక్షేమ పథకాలు లబ్ధి ఇతర మతాలకు చేకూరాదని సిపిఐ పార్టీ వారు గుర్తుంచుకోవాలని తెలిపారు ఇప్పటికైనా మీ తప్పుడు ప్రచారాలు మానుకొని సరైన మార్గంలో నడవాలని సూచించారు.

చెత్త సేకరణపై అవగాహన

హిందూపురం టౌన్ మార్చి 25 ప్రభాతవార్త

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప

హిందూపురం రూరల్ మండలం గొల్లావరం పంచాయతీలో మంగళవారం పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప చెత్త సేకరణ పై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు పారిశుధ్య కార్మికులు ఇంటి వద్దకు వచ్చినప్పుడు తడి చెత్త పొడి చెత్త వేరుచేసి ఇవ్వాలని సూచించారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు చెత్త సేకరణ కార్యక్రమం చేపడుతున్నామని గ్రామాలలో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు.

ఆస్తికోసం కన్న తండ్రిని నరికి చంపిన తనయుడు..

రాయదుర్గం రూరల్, మార్చి 25 ప్రభాతవార్త:

సుంకప్ప ఫైల్ ఫోటో

ఆస్తికోసం కడుపున పుట్టిన కొడుకే కాలయముడిగా మారిని సంఘటన మండల పరిధిలోని టీ.వీరాపురం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు టీ. వీరాపురం గ్రామానికి చెందిన సుంకప్ప (70) అనే వ్యక్తిని తన కొడుకు ఆస్తి కోసం మంగళవారం మద్యాహ్నం నరికి చంపినట్లు పేర్కొన్నారు. మృతుడు సుంకప్పకు ఐదుగురు కూతుర్లు, ఒక్కే కుమారుడు వన్నూరుస్వామి ఉన్నట్లు తెలిపారు.

కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సిఐ జయనాయక్

కుమారుడు తరచూ ఆస్తికోసం తండ్రితో గొడవపడేవాడని పేర్కొన్నారు. ఒక్క గాను ఒక్క కుమారుడు గోర్రెల వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు అన్నారు. ఇంటి పక్కనే వేరే కాపురం పెట్టి ఉండేవాడని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆస్తి కోసమే కన్న తండ్రిని నరికి చంపినట్లు తెలుస్తోందన్నారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే సీఐ జయ నాయక్, ఎస్ఐ ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటపై కేసు నమోదు చేసుకొని మరిన్ని వివరాలు సేకరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

సజావుగా ధర్మవరం వారపు సంతవేలం పాట...!

రూ.60.60లక్షలకు పలికిన రుసుము వసూలు వేలం పాట...!

ధర్మవరం,మార్చి 25(ప్రభాతవార్త)

వేలం పాట నిర్వహిస్తున్న మున్సిపల్అధికారులు

ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలో మార్కెట్ దినవారపు సంత, జంతువధశాలకు బహిరంగ వేలం నిర్వహించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రమోద్ కుమార్ అధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించారు. దినవారపు సంతకు గత ఏడాది రూ.60.50 లక్షలు ఉండగా ప్రసు తం ఆదినారాయణమ్మ, వై.రాజులు పోటీపడగా ఆదినారాయణమ్మ రూ.60.60లక్షలకు వేలం పాటలో దక్కించుకున్నారు. అదేవిధంగా జంతువధశాలకు గత ఏడాది రూ.1.15లక్ష ఉండగా ప్రస్తుతం ఓలేటిమురళీకృష్ణ, రవీంద్రలు పోటీపడగా ఓలేటిమురళికృష్ణ రూ.1.21లక్షకు దక్కించుకున్నారు.దీంతో దినవారపుసంతకు రూ.10వేలు, జంతువదశాలకు రూ.6వేలు ఆదాయం వచ్చి కమిషనర్ తెలిపారు. ఈవేలం పాటలో ఆర్వో లక్ష్మీబాయి, ఆరి శివ, సిబ్బంది పాల్గొన్నారు.

కళాకారులకు 30 వేలు సాయం

కళ్యాణదుర్గం రూరల్ మార్చ్ 25 ప్రభాతవార్త

కళాకారులకు రూ 30 వేల రూపాయలు అందిస్తున్న టీడీపీ నాయకుడు ధర్మ తేజ

కళ్యాణదుర్గం పట్టణంలో మార్చ్ 29 న రాత్రికి పౌరానిక నాటకాన్ని తిలకించేందుకు రావాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని కళాకారులు ఆహ్వానించారు. పౌరానిక నాటకం ప్రదర్శించనున్న కళాకారులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు 30 వేల రూపాయలు నగదు అందించగా ఆ మొత్తాన్ని టీడీపీ నాయకుడు దేవినేని ధర్మ తేజ చేతుల మీదుగా టిడిపి నాయకులుతొ కలసి కళాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోళ్ళ వెంకటేశులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఏటీఎం దగ్ధం -బారీ ఆస్తి నష్టం..

రాయదుర్గం, మార్చి 25 ప్రభాతవార్త:

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లో పూర్తిగా దగ్ధమైన ఏటిఎంలు

పట్టణంలోని బళ్ళారి రోడ్డులో నీలకంటేశ్వర దేవాలయం ఎదరుగా ఉన్న ఏటీఎంలో మంగళవారం తెల్లవారు జామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఏటీఎం పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటనలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు. ఈ సంఘటన స్థలాన్ని మంగళవారం ఎదయం ఎస్‌బిఐ మేనేజర్ పరిశీలించారు. మంగళవారం తెల్లవారుజామున సుమారు రెండున్నర గంటల సమయంలో ఎటిఎం నుండి పెద్ద శబ్దం రాగా వెంటనే గమనించిన సెక్యూరిటీ గార్డు శ్రీనివాసులు ఏటీఎంలో ఉన్నసిచులను ఆఫ్ చేయడానికి పోగా అప్పటికే ఏసీ పేలీ పెద్ద శబ్దంతో దగ్ధము అయినట్లు సెక్యూరిటీ గార్డ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భారీగా మంటలు చదరడంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించినట్లు ఆయన తెలిపారు. ఏటీఎం పై ఫ్లోర్‌లో ఉన్న బిల్డింగ్ ఒనర్ మాట్లాడుతూ ఏటిఎం వద్ద పార్కింగ్ చేసిన రెండు బుల్లెట్ వాహనాలు, ఒక ఎలక్ట్రికల్ స్కూటీ, ఒక స్కూటీ పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. ఏటీఎం పక్కనే ఉన్న సుమా ఎంటర్ప్రైజెస్ యజమాని మాట్లాడుతూ ఏటిఎం దగ్ధం కావడంతో ఆ మంటలకు ఈ షాప్‌లో ఉనన సుమారు ఆరు లక్షలు విలువచేసే సామాగ్రి కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మమ్ములను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. ఏటీఎంలో ఉన్న నగదు కాలిందా లేదా అనేదానికి నిపుణులు. వస్తున్నట్లు తెలిపారు. ఏటీఎంలో ప్రమాదానికి కారణం గ్యాస్ సిలిండర్ల పేలడంతోనే ఈషార్ట్ సర్క్యూట్ సంభవించినట్లు బాంక్ అధికారులు తెలిపారు.

అంజన్న ఆలయ నిర్మాణానికి కాపు విరాళం అందజేత

మాజీ ఎమ్మెల్యే కాపును సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు

డి.హిరేహాళ్, మార్చి 25 ప్రభాతవార్త:

డి.హిరేహాళ్ మండల పరిధిలోని తిమ్మలాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అంనేయస్వామి ఆలయానికి రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తన వంతు విరాళంగా రూ.50.101 మంగళవారం గ్రామ పెద్దలకు అందజేశారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో గత 20 సంత్సరాలుగా ఎన్నో విగ్రహాలకు, దేవాలయాలకు కొరత సహాయ సహకారాలు అందిస్తూ ఎన్నో విధాలుగా సహాయసహకారాలు అందిస్తూ, ఎన్నో విధాలుగా సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతో మందిని ఆదుకుంటూ నిత్యం ప్రజా స్వామ్యంలో భాగస్వామ్యం అవుతూ ప్రజల ఉండి మన్ననలు అందుకుంటున్నారు. కాపు రామచంద్రారెడ్డి అంటూ కొనియాడుతూ ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరపున కృజ్ఞతలు తెలియజేశారు. శ్రీ ఆంజనేయస్వామి కృపాకటాక్షాలు, ఆశీర్వాదంతో మీరు మీ కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము. రాబోయే రోజుల్లో మీ కుటుంబానికి ఉజ్వల భవిష్యత్తు ఉటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ బోయ వన్నూరుస్వామి, గ్రామ పెద్దలతో పాటు గ్రామ సర్పంచ్ హనుమంతరెడ్డి, కురుబ బసవరాజు, ఆనంద్ అంబరీష్, రాజేష్, ఆంజనేయులు, తిమామరెడ్డి, కే.మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కనకదాసు విగ్రహ ప్రతిష్టకు ఎమ్మెల్యేని ఆహ్వానించిన కురుబ సంఘం నాయకులు

కళ్యాణదుర్గం రూరల్ మార్చి 25 ప్రభాతవార్త

కమ్యూనిటీ భవనం ముంజూరు చేయాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేస్తున్న కురుబ సంఘం నాయకులు

పట్టణంలోని కంబదూరు రోడ్డులో నూతనంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తన సొంత నిధులు వెచ్చించి కనకదాసు కాంస్య విగ్రహాన్ని తయారుచేయించగా విగ్రహ ప్రతిష్ట చేసేందుకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని కురుబ సంఘం నాయకులు మంగళవారం రోజున ప్రజా వేదికలో ఆహ్వానించారు. కనకదాస కల్యాణమంటపం కోసం ఎంపీ నిధుల నుంచి 20 లక్షలు ఇస్తానని హామీ ఇవ్వగ ఏం పి నీదల కోసం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణకి చరవాణిలో మాట్లాడి త్వరగా కల్యాణమంట పానికి నిధులు కేటాయించాలని కోరారు స్పందించిన పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తప్పకుండా నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.. అనంతరం గరుడాపురం గ్రామంలో కమ్యూనిటీ భవనం మంజూరు చేయించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకి కురుబ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు.. ఎమ్మెల్యేని కురుబ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం వివిధ మండలాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ.

పుట్టపర్తి రూరల్ మార్చి 25 ప్రభాతవార్త :

నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

ప్రభాత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మహిళా చేయుత కేంద్రం సెక్రటరీ ఆర్. ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. మంగళవారం పుట్టపర్తి మండలంలోని పెడబల్లి గ్రామంలోనూరు మంది పేద మహిళలకు గుర్తించి వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి 2కే జీ గోధుమపిండి, కే జీ కంది బేడలు, చక్కెర,రవ్వ, సేమియా, వంటనూనె ఆరు సరుకులతో కూడిన ఒక కిట్ అందజేశారు., ఈ సందర్భంగా పి ఆర్ డి ఎస్ సంస్థ నిర్వాహకుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సత్యసాయి బాబా అవతరించిన పరిసర గ్రామాల యందు పుట్టడం మన పూర్వజన్మ పూజాఫలం. బాబా విదేశీ భక్తుల ద్వారా మేము సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇందులో భాగంగా మహిళా పాడి రైతులకు పాడి ఆవుల కోసం వడ్డీ లేని రుణాలు, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ 20 మంది బాలికలకు బిఎస్సి నర్సింగ్ ఆర్థిక సహాయం, సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్న ఆర్యోక్తి ని గుర్తించి కంటి యందు కాటరాక్ట్ ఉన్నవారికి ఆపరేషన్లు, కంటి చుక్కల మందులు, కంటి అద్దాలు ఉచితంగానే చేస్తున్నామని సంస్థ సేవలను ఉపయోగించుకొని ప్రతి మహిళ ఆర్థిక స్వావలంబన సాధించాలని కోరారు.ఈ సందర్భంగా పుట్టపర్తి రూరల్ ఎస్సై లింగన్న చేతుల మీదుగా మహిళలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి కంటి డాక్టర్ నిపుణుడు డాక్టర్ బషీర్ అహ్మద సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రైతులకు భరోసా ఇస్తున్న పరిటాల శ్రీరామ్..

గాలి, వానలకు దెబ్బతిన్న పంటల్ని పరిశీలించిన శ్రీరామ్

వడగళ్ల వాన గాలి విధ్వంశానికి దెబ్బతిన్న అరటి తోట పరిశీలిస్తున్న పరిటాల శ్రీరామ్

తాడిమర్రి మార్చి 25 (ప్రభాతవార్త)

పంట దెబ్బతిన్న రైతులను ఓదారుస్తున్న పరిటాల శ్రీరామ్

అకాల వర్షం, వడగండ్ల వానకు పంటలు కోల్పోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. శనివారం రాత్రి తాడిమర్రి మండలంలో దాడి తోట తురక వారి పల్లి నాయన పల్లి గ్రామాల పరిధిలో వడగండ్లు, అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటిపంటలను మంగళవారం పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులను కలుసుకొని దెబ్బతిన్న పంటల్ని పరిశీలించారు. 252 ఎకరాల్లో అరటి, 2ఎకరాల్లో తమలపాకు, 5ఎకరాల్లో దానిమ్మ తోటలు దెబ్బతిన్నాయని తెలుసుకున్నారు. మొత్తం 120మంది రైతులకు నష్టం వాటల్లినట్టు అధికారులు శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో పెద్ద వీరనారప్ప 4ఎకరాల్లో అరటి పంట సాగు చేయగా ఆదివారం నుంచి కోతలు చేయాల్సి ఉందన్నారు. మొత్తం 50టన్నుల దిగుబడి రాగా టన్ను 16వేల చొప్పున కొనుగోలు చేసేలా ఒప్పందం కుదిరిందని ఇంతలోనే వడగండ్ల వర్షానికి పంట దెబ్బతిందని వీరనారప్ప కన్నీరు పెట్టుకున్నారు. అలాగే నాగమునెమ్మ 3ఎకరాలు కౌలుకు తీసుకుని పంట సాగు చేయగా వడగండ్ల వర్షానికి పంట మొత్తం పోయిందని శ్రీరామ్ వద్ద కన్నీరు మున్నిరయ్యారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ బాధిత రైతులను ఓదార్చారు. ఎవరూ అధైర్యపడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అకాల వర్షాలు, వడగండ్ల వానకు చేతికొచ్చిన పంటలు దెబ్బతినడం చాలా బాధాకరమన్నారు. ఏ రైతును కదిలించినా కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పంట నష్టంపై ఇప్పటికే రెవెన్యూ, హార్టీకల్చర్ అధికారులు అంచనాలు వేస్తున్నారన్నారు. ఇందులో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా నివేదికలను పంపాలని అధికారులను ఆదేశించారు. కచ్చితంగా బాధిత రైతుల్ని ప్రభుత్వం ఆదుకుంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కమతం కాటమయ్య మండల కన్వీనర్ కూచి రామ్మోహన్ ధర్మవరం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముసుగు శ్రీనివాసులు మండల తెలుగు యువత అధ్యక్షులు ఎర్రమల భాస్కర్ గౌడ్ మాజీ మండల కన్వీనర్ కొడెదల సాయి మాజీ ఎంపీపీ కోడెదల రాజశేఖర్ వడ్డీ శ్రీనివాసరెడ్డి మద్దెలచెరువు టిడిపి నాయకులు కాడిశెట్టి నాగేంద్ర ఫీల్డ్ అసిస్టెంట్లు పక్కీరీ గాళ్ళ గణేష్ ముసుగు విశ్వనాథ్ పుల్లారెడ్డి నరేష్ శివంపల్లి అల్లేపక్కిరారెడ్డి మోదుగులగుంట సుధాకర్ నాయుడు ముంటిమడుగు వినోద్ వాల్మీకి సంఘం నాయకులు నాగేంద్ర మద్దినేని రమణ మారినేని చంద్రశేఖర్ నాయన పల్లి గంగాధర్ దాడి తోట నారాయణస్వామి తోపాటు పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

అక్రమంగా తరలిస్తున్న బియ్యం సీజ్

డి.హిరేహాళ్, మార్చి 25 ప్రభాతవార్త

విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సీజ్ చేసిన అక్రమ బియ్యం తరలిస్తున్న వాహనం

డి.వీరాపేవాల్ గ్రామ సమీపంలోని కుంటి మారమ్మ దేవాలయం సమీపంలో అక్రమంగా చౌక ధాన్యం బియ్యం తరలిస్తున్న వాహనాన్ని విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకొని సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. మండల పరిధి పరిధిలోని కుంటున్నారెమ్మ దేవాలయం సమీపంలో తనిఖీల్లో భాగంగా మంగళవారం ఉదయం విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అక్రమంగా చౌక ధాన్యం బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని సీజ్ చేశారు. బళ్లారి నుండి బెంగళూరు వెళ్లే 150ఏ జాతీయ రహదారిపై అధికారులు తనిఖీ చేస్తుండగా అనుమానం కలగడంతో బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. అక్రమదారులు బొలెరోవాహనంలో 65 ప్లాస్టిక్ సంచుల్లో పిడిఎస్ రైసును గుర్తించి 32 క్వింటాళ్లు ఆక్రమియం బియ్యం తరలిస్తున్నట్లు విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు నిర్ధారించారు. చుట్టుపక్కల పిడిఎస్ రైస్ ను కొనుగోలు చేసి కర్ణాట

03ATP25_03ATP25.qxd 25-03-2025 PM 11:38 Page 1

ఆలూరు నారాయణమ్మ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు
- అందరితోపాటు రక్తదానం చేసిన ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, మార్చి 25 ప్రభాతవార్త

ఎస్ఆర్ఐటి కళాశాల కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి మాతృమూర్తి ఆలూరు నారాయణమ్మ 18వ వర్ధంతి సందర్భంగా మంగళవారం శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ అనంతపురం జిల్లా వేదికగా కళాశాల మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులు, అధ్యాపలు పెద్ద ఎత్తున పాల్గొని మానవత్వాన్ని చాటారు వారితోపాటే కళాశాల కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి సైతం రక్తదానం చేసి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. కళాశాలలో పని చేస్తున్న మహిళా నాన్‌టీచింగ్ సిబ్బందికి కళాశాల చైర్‌పర్సన్ జొన్నలగడ్డ పద్మావతి స్వయంగా చీరలను పంపిణీ చేశారు. అనంతరం కళాశాల సిబ్బందికి, విద్యార్థులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలూరు నారాయణమ్మ జీవిత కాలం పాటు సేవా దృక్పథంతో జీవితాన్ని గడిపారు, సామాజిక సేవకు ప్రాముఖ్యత ఇచ్చిన ఆత్మీస్మృతిలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు ప్రతి హృదయాన్ని తాకాయి. తమ తల్లి ఆశయాలను కొనసాగి స్తూ ప్రతి యేడాది ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని కళాశాల నిర్వహకులు తెలిపారు.

ఆలూరు నారాయణమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

చీరలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

పోలిట్ బ్యూరో సభ్యుడు టిడి జనార్ధన్‌కి ఘన స్వాగతం

అనంతపురం అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ టిడి.జనార్ధన్ అనంతపురం నగరానికి వచ్చిన నేపథ్యంలో అర్బన్ నియోజకవర్గ టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో పెద్ద ఎత్తున నాయకులు తరలి వచ్చి టిడి.జనార్ధన్‌కు స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, ఇతర అర్బన్ నాయకులు జనార్ధన్‌ని కలిశారు. పుష్పగుచ్చాలు అందజేస్తూ అభిమానాన్ని చాటుకున్నారు. పలువురు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం నియోజకవర్గంలో పార్టీ పరిస్థితుల గురించి చర్చించారు.

గతం కంటే టీడీపీ ఇప్పుడు అర్బన్ చాలా బలంగా ఉందని నాయకులు తెలిపారు. అందరూ ఐకమత్యంగా పార్టీ కోసం పని చేస్తున్నట్టు వివరించారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ అధిష్టానం తగిన న్యాయం చేస్తుందని టీడీ జనార్ధన్ అన్నారు. మీరు చూపించిన అభిమానాన్ని మరులేనని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు పి.ఎల్,ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనర సింహ, తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతిని ధి సంగాతేజ స్విని, డాక్టర్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పిఎం. లక్ష్మిప్ర సాద్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మాజీ కార్పొరేటర్ సారిపూటి రమణ, ఆర్యవైశ్య నాయకుడు తాటి మధు, టీడీపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, ఓంకార్ రెడ్డి, గోపాల్‌గౌడ్, మాజీఎంపీపీ ఇస్మాయిల్, తెలుగుమహిళా నాయకురాళ్ళు వడ్డే భవాని, చరిత, ఆయేషా, టీడీపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

టిడి.జనార్ధన్‌కు స్వాగతం తెలుపుతున్న టిడిపి నాయకులు

నష్టపోయిన పండ్ల తోటల రైతులను ఆదుకోవాలి
- ఉద్యానవనశాఖాధికారికి వినతి చేసిన పండ్లతోటల రైతు సంఘం

అనంతపురం మార్చి25 ప్రభాతవార్త

జిల్లాలో ఈ నెల 22,23 తేదీల్లో అకాల వర్షం పడడం వల్ల నష్టపోయిన పండ్ల తోటల రైతులను ఆదుకోవాలని ఉద్యానవన శాఖాధికారికి పండ్లతోటల రైతు సంఘం విజ్ఞప్తి చేసింది. మంగళవారం ఆ సంఘం జిల్లా కార్యదర్శి వి.శివారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి బి.హెచ్.రాయుడు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాలరంగయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్, సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి తదతరులు జిల్లా శాఖ కార్యాలయంకు చేరుకుని వినతి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ఈ నెలలో కురిసిన అకాల వర్షం, ఈదురుగాలులకు దాదాపు 1540 హెక్టార్లలో ఉద్వాన పంటలైన అరటి, దానిమ్మ, మామిడి, మొక్కజొన్న వంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, యల్లనూరు, నీరజంపల్లి గ్రామ అరటి రైతులైన లక్ష్మినారాయణ, చిన్న గంగప్ప లు దాదాపు 20 ఎకరాల్లో అప్పులు చేసుకుని అరటి సాగు చేసుకున్నారని నష్టం వాటిల్లిన తర్వాత అధికారులకు ఫోనో చేస్తే సరైన స్పందన రాకపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నాలకు పాల్పడ్డారని ఆరోపించారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వ్యహరించిన అధికారులపై చర్యలు తీసు కోవాలని, నష్టపోయిన అరటి, దానిమ్మ రైతులకు ఎకరాకు రూ.లక్ష, మామిడి, బొప్పాయి రైతులకు ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం చెల్లించా లని డిమాండ్ చేశారు. అలాగే నష్టపోయిన రైతులను గుర్తించి గ్రామ సచివా లయాల వద్ద పేర్లు ప్రకటిం చాలని, రైతుల బ్యాంకు రుణాలు రద్దు చేయాలని, పంట సాగు పెట్టిబడికి ఆర్థిక సహాయం అందజేయాలన్న తదితర డిమాండ్లను వారు అధికారి దృష్టికి తీసుకెళ్లారు.

ఉద్యానశాఖాధికారికి వినతిపత్రం అందజేస్తున్న పండ్లతోటల రైతు సంఘం నాయకులు

విద్యా వ్యవస్థను గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం - జడ్పిటీసీ నీలం భాస్కర్

బుక్కరాయసముద్రం మార్చి 25 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో విద్యావ్యవస్థను నిర్లక్ష్య చేస్తూ పాలన సాగిస్తూంది ఇందుకు నిదర్శనం మధ్యాహ్నభోజనంలో నాణ్యతలే దు,ఒక సంవత్సరం తల్లికి వందనం గోవింద,ఫీజులు అరకొరగా మంజూరు,ఎస్సీ హీస్టల్ పర్యవేక్షణగాలికిలో దీపంలాంటిదని జడ్పిటీసీ నీలం భాస్కర్ అన్నారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణంలో ఆయన విలేకర్లతో మాట్లడుతూ ఈ విద్యా సంవత్సరానికి ప్రభుత్వ స్కూల్లో చేరిన విద్యార్థుల సంఖ్య గతంలో కంటేకూడ చాలా తక్కువగా నమోదయింది.అంటే ప్రవేట్ స్కూళ్లలో చేరుతున్నా వారి సంఖ్య గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కవగా ఉంది గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వ స్కూళ్లలో చేరిన విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ ఉండేది కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వ బడులలో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గింది.మధ్యాహ్న భోజనం గురించి సరేసరి పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత లేక చాలమంది విద్యార్థులు తమ ఇళ్ల నుంచి క్యారియర్లు తెచ్చుకునే పరిస్థితి ఈ రోజు రాష్ట్రంలో ఉన్నది.ఈ సమస్యలను అదికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు పిల్లలను భయపెట్టి క్యారియర్లు తీసుకురాకుండా చేయగలుగుతున్నారే తప్ప విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి అన్న కనీస ధ్యాసకూడ లేకుండా పోయింది. గతంలో 15 రకాల ఆహార పదార్థాలతో తయారుచేసిన భోజనం అందించేవారు ,ఏనాడుకూడ విద్యార్థులు ఇళ్ల నుంచి క్యారేళ్లు తెచ్చుకున్న సందర్భాలు లేవు,విద్యాశాఖ మంత్రి ఈ విషయం మీద దృష్టి సారించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు.ప్రతి పేద విద్యార్థి తన పేదరికంవల్ల విద్యకు దూరం కాకూడదని ఉద్దేశంతో ఆనాడు వైయస్ జగన్మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు .కూటమి ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కిందన్నారు. విద్యార్థుల పర్యవేక్షణ గాలికి వదిలి వేయడంలో కోడుమూరులో ఎస్సీ హాస్టల్లో జరిగిన సంఘటన ఇందుకు నిదర్శనం ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నాం

జడ్పిటీసీ నీలం భాస్కర్

బాల్యవివాహాల నివారణ,లింగ వివక్షతలపై అవగాహన సదస్సు

గార్లదిన్నె మార్చి 25ప్రభాత వార్త : బాల్యవివాహాల నివారణ,లింగ వివక్షతలపై అవగాహన సదస్సును మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల గార్లదిన్నె నందు నిర్వహించారు.. ఈ సందర్భంగా గార్లదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వాయిద్యా ధికారి డాక్టర్ గౌతమి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థునులకు లింగ వివక్షత, బాల్యవివాహాల నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు..లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని ద్రోణ హత్యలు చేసిన వారిపై పిసిపిఎన్డి యాక్ట్ చట్టం ప్రకారము మూడు సంవత్సరములు జైలు శిక్ష, పదివేల రూపా యలు జరిమానా విధించబడును.. అదేవిధంగా బాలవివాహములు నిషేధిం చడంలో గ్రామ కమిటీలు వివాహ నిశ్చితార్థం ముందే పోలీస్ స్టేషన్‌లకు ఫిర్యాదు చేయాలన్నారు..ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సి వెంకటేష్, సి హెచ్ ఓ లోకనాథ్, పీహెచ్ఎన్ అరుణ కుమారి,ఎం పి హెచ్ ఎస్ విశ్వనాథ్, కృష్ణమోహన్, ఏఎన్ఎం సావిత్రి, హెచ్ఎం సుంకన్న, మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

అవగాహన సదస్సుఏర్పాటు చేసిన దృశ్యం

నార్పలలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు డిఎస్పీ,వెంకటేశ్వర్లు

నార్పల:మార్చి 25 ప్రభాతవార్త: నార్పల పట్టణంలో ఇటీవల ట్రాఫిక్ సమస్య పెరుగుతున్న నేపథ్యంలో,ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకున్న పోలీ సులు క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టారు. మంగళవారం డీఎస్పీ వెంకటేశ్వర్లు,సీఐ కౌలుట్లయ్య ఆధ్వర్యంలో గూగూడు రోడ్డు, సంత మార్కెట్ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న వాహనాల తొలగింపు అనేక ద్విచక్ర వాహనాలు రోడ్డుకు అడ్డంగా ఉంచడంతో పాటు,తోపుడు బండ్లు ట్రాఫిక్‌కు అంతరాయంగా మారుతున్నాయి.వీటిని తొలగించి,రోడ్డు విస్తృతంగా ఉపయోగించేందుకు పోలీసులు చర్యలు తీసుకున్నారు.వ్యాపారస్తులు, వాహనదారులు ట్రాఫిక్‌ను ప్రభావితం చేసే విధంగా తమ వాహనాలను ఉంచకుండా చూడాలని సూచించారు. ఎస్‌బీఐ సమీపంలో ప్రత్యేక దృష్టి నార్పల స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ) సమీపంలో ద్విచక్ర వాహనాలను అనుమతి లేకుండా నిలిపివేయడం వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్ర మవుతోందని గుర్తించారు. దీనిపై డీఎస్పీ,సీఐ బ్యాంక్ మేనేజర్‌తో ప్రత్యేకంగా సమావేశమై,పరిష్కార మార్గాలను చర్చించారు. నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు ట్రాఫిక్‌ను ప్రభావితం చేసే విధంగా వాహనాలను ఉంచితే, అపరాధ రుసుము విధించడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో సంబంధిత వాహనదారులు మరియు దుకాణదారులపై కేసులు నమోదు చేయనున్నట్లు పోలీసులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శింగనమల ఎస్సై విజయ్ కుమార్, గార్లదిన్నె ఎస్సై గౌస్ ఇతర పోలీసుల బృందంతో పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణలో డిఎస్పీ

మూడు గ్రామాలలో ఏర్పాటు చేసి ఆధార్ సెంటర్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోండి
సర్పంచ్ గార్లదిన్నె క్రిష్టయ్య, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ I పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా.

అనంతపురం రూరల్, మార్చి25ప్రభాతవార్త: అనంత రూరల్ మండలం రుద్రంపేట,కక్కలపల్లి కాలనీ, కక్కలపల్లి రూరల్ గ్రామ పంచాయితీలోని సచివాలయాల 1 లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెండు నాలుగుపాటు ఈ నెల 25,నుంచి 28వ తేదిలల్లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్ర సౌకర్యాలను మూడు గ్రామాల ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గార్లదిన్నె క్రిష్టయ్య,కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్1 పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు పంచాయితీలో నివాసించే ప్రజలు నూతన ఆధార్ కార్డు నమోదుతో పాటు పేర్లు,చేర్పులు,మార్పుల కోసం మంగళవారం నుంచి శుక్రవారం వరకు ఆధార్ సెంటర్లను నిర్వహించడం జరుగుతుంద న్నారు. మూడు గ్రామా పంచాయితలో ఆధార్ కేంద్రంను ఏర్పాటు చేయడంతో మూడు గ్రామాల ప్రజలు ఈ అవకాశంను వినియోగించుకుని అధిక మంది తల్లులు వారి చిన్న పిల్లలకు నూతన ఆధార్ కార్డు తీయిం చుకోవడం జరగడంతో పాటు అనేక మంది వారి అడ్రస్,పేర్లలో చేర్పులు,మార్పులు చేసుకోవడం జరిగిందన్నారు.

కక్కలపల్లి ఆధార్ కేంద్రంను పరిశీలిస్తున్న సర్పంచ్ గార్లదిన్నె క్రిష్టయ్య,గ్రేడ్ I పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా.

నార్పల రేషన్ కార్డుదారులకు సూచన - ఈ నెల 31లోప్పు KYC పూర్తి చేయండి

నార్పల:మార్చి 25 ప్రభాతవార్త:

రేషన్ కార్డుదారులు తప్పనిసరిగా ఈ నెల 31వ తేదీలోపు KYC పూర్తి చేయాలని తహశీల్దారు అరుణకుమారి విజ్ఞప్తి చేశారు. అనంతపురం సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు,ఇప్పటికీ 6,402 మంది రేషన్ కార్డుదారుల్ు్ రీడ్రి చేయించుకోలేదని పేర్కొన్నార్ు,్ రీడ్రి చేయించుకున్న వారికి మాత్రమే ఏప్రిల్ నెల నుంచి నిత్యావసర సరుకులు పంపిణీ చేయబడతాయి అని స్పష్టం చేశారు.ఎక్కడ మరియు ఎలా చేయించుకోవాలి?ఇంకా ్ రీడ్రి చేయించుకోని రేషన్ కార్డుదారుల జాబితా సంబంధిత గ్రామ చౌకధరల దుకాణపు డీలర్, సచివాలయ గ్రామ రెవెన్యూ అధికారి (జుళివీ),దిళీదీగి వద్ద అందుబాటులో ఉంటుంది. కార్డుదారులు వీరిని సంప్రదించి,చౌకధరల దుకాణం వద్ద ఉన్న్ శివీళీ యంత్రం ద్వారా వేలిముద్రను నమోదు చేసి లేదా గ్రామ సచివాలయ మొబైల్ యాప్ ద్వార్ా్ రీడ్రి పూర్తి చేసుకోవాలి.ప్రభుత్వం విధించిన కొత్త నిబంధనల ప్రకారం,ఈ నెల 31లోప్ు ్ రీడ్రి చేయించుకోని రేషన్ కార్డుదారులకు ఏప్రిల్ నెల నుంచి రేషన్ సరఫరా నిలిపివేయబడుతుంది.కనుక సంబంధిత రేషన్ కార్డు దారులు జాప్యం చేయకుండా వెంటనే ్ రీడ్రి పూర్తి చేసుకోవాలని తహశీల్దారు సూచించారు.

పారిశుద్ధ్య నిర్వహణ నిరంతర ప్రక్రియ
- అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవ్ - అరోగ్య అధికారికి కమిషనర్ హెచ్చరిక

అనంతపురం మార్చి25 ప్రభాతవార్త

నగరంలో సంపూర్ణ పారిశుద్ధ్య నిర్వహణకు నిరంతరం కృషి చేయాలని, నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని నగర ఆరోగ్య అధికారి విష్ణుమూర్తిని కమిషనర్ బి.బాలస్వామి హెచ్చరించాడు. మంగళవారం పారిశుద్ధ్య పర్యవేక్షణలో భాగంగా రామ్‌నగ్, నీలం సంజీవరెడ్డి బంగ్లా ఇరువైపుల వున్న ప్రధాన రహదారులతో పాటు అజాద్‌నగర్, కళ్యాణ్‌దుర్గం రోడ్డు, బళ్లారి రోడ్డు ప్రాంతాల్లోని ప్రధాన వీధులతో పాటు చిన్నపాటి రోడ్లల్లో వెళ్లి పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించాడు. ఈ సందర్భంగా నీలం సంజీవరెడ్డి బంగ్లా ప్రాంతంలో వున్న ప్రధాన రహదారుల్లో చెత్తకుప్పల పాయింట్లలో చెత్తను తొలగించకపోవడంతో సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో పాటు శానిటరీ సెక్రటరీలను పిలిపించి చెత్తకుప్పలు తొలగించేలా చర్యలు తీసుకున్నాడు. అదేవిధంగా ఈ పర్యవేక్షణలో పలు వీధుల్లో చెత్తను శుభ్రం చేయ కుండా వుండడం గమనించి ఆరోగ్య అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ 2వ సర్కిల్ ప్రాంతం అంతా ఇలాగే వుంటుందా అన్నారు. తర్వాత బళ్లారి రోడ్డు లోని అన్నా క్యాంటీన్‌లో ఉదయ అల్పాహారం పంపిణీని పర్యవేక్షించి, పరిసర ప్రాంతం పరిశుభ్రంగా వుండాలని, అలాగే ఆహారంలో నాణ్యత పాటించాలన్నారు. అనంతరం 29వ డివిజన్ ప్రాం తమైన సాయినగర్, 5,6, 7 క్రాస్‌లలో సంబంధిత కార్పొరే టర్ సైఫుల్లాబేగ్, ఇంజనీరింగ్ అధికారులతో పర్యటించారు. సైఫుల్లా బేగ్ ఆ ప్రాంతంలో టెం డర్లు పూర్తి అయినా పనులు ప్రారంభించలేదని కమిషనర్ దృష్టికి తీసుకురాగా సంబంధిత ఇంజ నీర్లతో తక్షణం కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవా లని ఆదేశించాడు. అలాగే అశోక్‌నగర్ బ్రిడ్జి వంక పూడికలను నాలామాన్ ట్రాక్టర్ మిషన్‌తో తీయించాలన్నారు. ఈ పర్యవేక్షణంలో డిప్యూటి ఇంజనీర్ సుభాష్ చంద్రబోష్, ఏఈ హరీష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

అశోక్‌నగర్ బ్రిడ్జి ప్రధాన కాల్వలో పూడికను పరిశీలిస్తున్న కమిషనర్ బాలస్వామి తదితరులు

ఆస్తి పన్ను చెల్లింపుపై 50శాతం వడ్డీ మాఫీ
-ఇప్పటికే వడ్డీతో చెల్లించినవారికి వచ్చే ఏడాది పన్నులో జమ చేయబడుతుంది
- ప్రత్యే కౌంటర్లలో ఈ నెల 31లోపు చెల్లించి సద్వినియోగం చేసుకోండి -కమిషనర్ బాలస్వామి

అనంతపురం మార్చి 25 ప్రభాతవార్త

ఆస్తి పన్ను బకాయిలు దీర్ఘ కాలంగా బకాయిలు వున్న వారికి ప్రభుత్వం 50శాతం వడ్డీ మాఫీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇప్పటికే వడ్డీతో సహా చెల్లించినవారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని వీరందరికీ 50శాతం వడ్డీ వచ్చే ఏడాది (డిమాండ్)పన్నుకు జమ చేయబడుతుందని, ఈ అవకాశం ఈ నెల 31వరకు వుందని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ బి.బాలస్వామి ఒక ప్రకటనలో కోరారు. జిఒ యం.ఎస్.నెం.46 యం.ఏ అండ్ యు.డి, తేదీ 25.03.2025న ప్రత్యేక జిఒను ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ మేరకు ఆయా ఇళ్ల సమీపంలో వున్న సచివాలయాల్లో నగదు రూపంలో కౌంటర్ల వద్ద చెల్లించవచ్చని, అలాగే నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో ఉదయం నుంచి రాత్రి 9గంటలకు చెల్లించవచ్చన్నారు. అదేవిధంగా హెచ్‌టిటిపిఎస్://సిడిఎంఏ.ఎపి.జిఒబి.ఇన్ వెబ్ సైట్‌లో డిబిట్/ క్రెడిట్ కార్డు/ నెట్ బ్యాంకిం గ్/యుపిఐ ద్వారా లేకుంటేమన మిత్ర వాట్సప్ నెంబరు -95523 000 09లో యుపిఐ యాప్‌ల ద్వారా చెల్లించవచ్చని ఆయన కోరారు. నగర ప్రజల కోరిక మేరకు వేణుగోపాల్ నగర్‌లో వున్న5వ సచివాలయం, పాతవూ రు తాడిపత్రి రోడ్డులో వున్న 17వ సచివాలయం, రామ్‌నగర్ 54వ సచివాలయం, శ్రీనగర్ కాలనీలో 52వ సచివాలయం, రెండవ రోడ్డులోని స్టడీ పార్క్ పక్కన వున్న 64వ సచివాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, సకాలంలో పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశాడు.

నగర కమిషనర్ బాలస్వామి

పెండింగ్ లేకుండా రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి
- వీడియోకాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

అనంతపురం కలెక్టరేట్, మార్చి 25 ప్రభాతవార్త

క్షేత్రస్థాయిలో ఎలాంటి పెండింగ్ లేకుండా రెవెన్యూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరం లోని జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ, భూఅప్పగింత, రీసర్వే, రెవెన్యూ సర్వీసులు, పిజిఆర్ఎస్, తదితర అంశాలపై ఆర్డీఒలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండలస్థాయి అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ, భూఅప్పగింత, రీసర్వే, రెవెన్యూ సర్వీసులు, పిజిఆర్ఎస్, తదితర అంశాల్లో పెండింగ్‌ను వెంటనే పూర్తి చేయాలన్నారు. నవోదయం-2.0 కార్యక్రమంలో భాగంగా బైండోవర్ కేసుల్లో ఫైన్ లు అధికంగా వేసి నాటుసారా తయారు చేయకుండా చర్యలు తీసుకోవా లని, జిల్లాను నాటుసా రా రహిత జిల్లాగా మార్చేందుకు అవగా హన కల్పించాలన్నారు. రీసర్వే ప్రక్రియను గ్రామాల్లో వేగంగా చేపట్టాలని, సకాలంలో రీసర్వే పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భూ సమస్యలు లేకుండా ఎల్‌పి ఎంలు ఇవ్వాలన్నారు. ఎన్‌హెచ్ 544డిపై సమీక్ష చేస్తూ భూసేకరణ, భూమి అప్పగింత త్వరగతిన పూర్తి చేయాల న్నారు. రైల్వే పరిధిలో సమస్యలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియా జుద్దీన్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

బాల్య వివాహాల నిర్మూలకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి
- గుత్తి న్యాయ సేవా సమితి చైర్మెన్, ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.శ్రీహరి
- కేజీబీవీలో బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం 2012పై అవగాహన

పామిడి, మార్చి 24 ప్రభాతవార్త

బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని అందువల్ల బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని గుత్తి మండల న్యాయ సేవా సమితి చైర్మెన్, ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.శ్రీహరి పిలుపునిచ్చారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు గుత్తి మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక కేజీబీవీ నందు మంగళవారం బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం 2012పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు భారత రాజ్యాంగం ప్రాముఖ్యతను తెలుసుకుంటూ చట్టాలు, సేఫ్ టచ్ ఆన్ సేఫ్ టచ్‌పై అవగాహణ కలిగివుం డాలని సూచించారు. బాల్య వివాహాలను చేయటం చట్టరీత్యా నేరమని వాటిని ప్రోత్సహిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవన్నారు. బాలికలకు ఎలాంటి ముప్పు వాటిల్లినా.. హక్కులకు భంగం కలిగినా.. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు.. జరగబో తున్నట్లు గుర్తించిట్లైతే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ (1098), పోలీసుల(100)కు సమాచారం అందించాలన్నారు. అపరిచిత వ్యక్తులను నమి మోసపోవద్దని బాలికలకు తెలి యజేస్తూ బాల్య వివాహాల కారణంగా కలిగే అనర్థాలపై బాలికల తల్లిదండ్రు డల్లో అవగా హణ పెంపొం దించాల్సిన అవసరం ఎంతైనా వుందని వెల్లడించారు. ఈకా ర్యక్ర న్యూటౌన్02 : డిఇఒకు వినతిపత్రం అందజే స్తున్న ఉపాధ్యాయులు మంలో ప్యానల్ అడ్వకేట్ గంగాధర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, సోషల్ వర్కర్ బాలాజీ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

.అవగాహణ కల్పిస్తున్న ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.శ్రీహరి

మూల్యాంకనానికి మౌలిక వసతులు కల్పించండి
- డిఇఓను కోరిన ఉపాధ్యాయులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 25 ప్రభాతవార్త

ఏప్రిల్ 3వ తేది నుండి జరుగబోవు పదవ తరగతి మూల్యాంకనం (కేంద్రంలో) అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఎఫ్ఓఆర్‌టిఓ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నాయకులు డిఇఒకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు తెలియజేస్తూ.. దీర్ఘకాలిక జబ్బులతో బాధపడు తున్న ఉపాధ్యాయులను మూల్యాంకనం నుండి మినహాయించాలి, మూల్యాంకనం జరుగు గదులలో గాలి, వెలుతురు ఉండేలా చూస్తూ తగినన్ని

04ATP25_04ATP25.qxd 25-03-2025 PM 10:49 Page 1

బినామి కే సై అంటూ ఫుల్ మద్దతు

అధికారులు అధికార పార్టీ దాసోహం..! - పంచాయతీకి మళ్లీ రూ. లక్షల్లో గండి కొట్టేందుకు ప్లాన్ - 27న లేపాక్షి పంచాయతీ పార్కింగ్ వేలం

హిందూపురం మార్చి 25 ప్రభాతవార్త

ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. ఆ పంచాయతీకి బదిలీపై అధికారులు ఎవరు వచ్చినా వారిని ప్రలోభపెట్టడం.. తదుపరి ప్రభుత్వ ఆదాయానికి రూ. లక్షల్లో గండి కొట్టడం ఆ బినామీదారుడికి వెన్నతో పెట్టిన విద్య అని లేపాక్షి ప్రాంత వాసుల్లో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నాలుగు సంవత్సరాలుగా ఇదే తంతు నడుస్తోంది. వేలం ఎవరు దక్కించుకున్నా నిర్వహించేది మాత్రం అతనే. మరోవైపు తమ సొమ్మేం పోదు కదా.. గండిపడేది గవర్నమెంట్ కే కదా అన్న ధోరణిలో చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు క్షంతవ్యులు కాదు.ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి దేవాలయం వద్ద పార్కింగ్ విషయంలో గత నాలుగు సంవత్సరాలుగా బినామీలదే హవా నడుస్తోంది. ఏ ప్రభుత్వం వచ్చినా నన్నెవరూ ఏమీ చేయలేరంటూ ప్రజలకు బాహాటంగానే చెప్పుకుంటూ తిరుగుతున్నారు. 2021 22లో రూ. 15.50 లక్షలకు, 2022-23 లో రూ. 25.5 లక్షలు, 2023 24లో 50లక్షల 2 వేల రుపాయలు, 2024-25 లో 9 నెలలకు గాను 32 లక్షల 25 వేల రూపాయలు పంచాయతీకి ఆదాయం వచ్చింది. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్య ంలో రెండుసార్లు లేపాక్షి ఉత్సవాలు నిర్వహించి మరింతగా లేపాక్షి వైభవం తెచ్చారు. అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లేపాక్షి ఉత్సవాలను ప్రారంభిం చింది. అప్పటినుండి కూడా పర్యాటకుల సంఖ్య మరింత పెరిగింది. గతంలో లేపాక్షి ఆలయ సందర్శన మాత్రమే చేసే భక్తులు ఇప్పుడు లేపాక్షి లో గరుడ పక్షి, జటాయు ఘాట్ లను సందర్శిస్తున్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం నుండి కూడా హరిత టూరిజం రెస్టారెంట్ ప్రారంభించారు. బెంగళూరు నుండి లేపాక్షి కి చేరుకోవాలంటే రెండు గంటల్లోపు చేరుకుంటారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని బెంగళూరు నుంచి వచ్చే పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో కూడా అంతా నాదే అని వ్యవహరి స్తూ అప్పట్లో ఉన్న అధికారులను తన బుట్టలో వేసుకొని బినామీ దారుడు సుంకం వసూళ్లలో హల్ చల్ చేశాడు. ఒక్కసారి మాత్రమే బినామీ దారుడు తన పేరుపైన తీసుకోవడం జరిగింది. లేపాక్షికి చెందిన నరసింహ మూర్తి అనే వ్యక్తి ఒక సంవత్సరం, రామంజి అనే వ్యక్తి ఒక సంవత్సరం, సైపుల్ల అనే వ్యక్తి మరో సంవత్సరం తీసుకున్నారు. కొద్ది రోజుల కిం దట 2025-26 కు గాను గోవిందు, శంకర్‌రెడ్డిల మధ్య పోటా పోటీగా వేలం జరుగగా 72 లక్షల పదివేల రూపాయ లకు శంకర్ రెడ్డి అధికంగా పాడి వేలం దక్కించుకున్నాడు. పంచాయతీకి ఆదాయం భారీగా పెరిగిందని భావిస్తున్న తరుణంలో, తాను దరఖాస్తు చేయించిన దమ్మీ అభ్యర్థికి వేలం దక్కకపోవడంతో ఆ బినామీదారుడు మళ్లీ చక్రం తిప్పాడు. ఈ క్రమంలో అధికార పార్టీకి చెందిన ఓ ముఖ్య నాయకుడు పలు మార్లు పంచాయతీ అధికారికి ఫోన్లు చేసి ఒత్తిడి చేయడంతో వారు కూడా వత్తాసు పలుకుతూ వేలంపాటను రద్దు చేస్తూ వాయిదా వేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 27న రెండోసారి వేలం పాటను నిర్వహిం చేందుకు అధికారులు నోటిఫికేషన్ ఇచ్చారు. కాగా అంతా కుమ్మక్కై ప్రభుత్వానికి వస్తున్న ఆదాయాన్ని కూడా గండి కొట్టుతున్నారంటే ఇది ఎంతవరకు సమంజసం అని కూడా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్ప టికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి అక్రమాలను అడ్డుకునేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నంద మూరి బాలకృష్ణ ప్రత్యేకంగా లేపాక్షి పై దృష్టి ఉంచి రెండుసార్లు లేపాక్షి ఉత్సవాలు జరిపారు. అంటే గ్రామపం చాయతీ తోపాటు వ్యాపారస్తులు కూడా వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదుగుతారని ఉద్దేశంతో ఉత్సవాలు నిర్వహించి దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా లేపాక్షి కి ఒక గుర్తింపు తెచ్చారు. అయినప్పటికీ ఇలా బినామీలకు వత్తాసు పలుకుతుంటే చేసేదేమీ లేక వేలం పాటలో పాల్గొన్న వ్యక్తులు వెనుదిరిగి పోతున్నారు.



రాష్ట్ర, దేశాన్ని తీర్చి దిద్దే శక్తి యువతదే

- నిరుద్యోగులకు అన్ని విధాలా తోడ్పాటు అందిస్తాం - మంత్రి నారాలోకేష్ చొరవతో భారీగా ఉద్యోగ అవకాశాలు - బ్లూమూన్ విద్యా సంస్థల్లో నిర్వహించి మెగా జాబ్ మేళాలో ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మార్చి 25 ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం కదిరి రూరల్ పరిధిలోని ఎర్రదొడ్డి సమీపంలోని బ్లూ మూన్ డిగ్రీ కళాశాలలో ఏపీ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్య ంలో మెగాజాబ్‌మేళా నిర్వహించారు. ఈ మెగాజాబ్‌మేళాకు 25 కంపెనీల ప్రతినిధులు హాజరు కాగా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరుద్యో గులు తరలి వచ్చి ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నిరుద్యోగులను ఉద్దేశించి మాట్లా డుతూ.. యువనేత మంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్రంలో భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రతి యేట జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ప్రగల్భాలు పలికిన జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగులను అడుగడుగునా మోసం చేసిన విషయాన్ని గుర్తించుకోవాలని తెలిపారు. గత, ప్రస్తుత ప్రభుత్వ వ్యత్యాసాలను నిరుద్యోగులు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా రు. రాష్ట్ర, దేశాన్ని తీర్చి దిద్దే శక్తి యువతకే ఉందన్నారు. జీతం గురించి ఆలోచన చేయకుండా వచ్చిన ఉద్యో గాన్ని వదులుకోకుండా మొదటి అడుగుగా భావించాలన్నారు. మొదటి అడుగే జీవితాన్ని మార్చేస్తుందన్నారు. ఆత్మవిశ్వాసం కోల్పోతే సమాజానికి తల్లిదండ్రులకు బరువు అవుతారన్నారు. ఆశయ కల్పనకు మొదటి అడుగు వినియోగించుకోవాలని నిరుద్యోగులకు సూచించారు. నిరుద్యోగులకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామన్నారు. ఎన్నికలలో ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చే విధంగా ముందుకు వెళ్తామని చంద్రబాబు నాయకత్వంలో భారీ ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌ను బ్లూమూన్ విద్యాసంస్థల అధినేత ఎం.శివశంకర్, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివిఎస్.శర్మ, బ్లూమూన్ విద్యాసంస్థల అధినేత ఎం.శివశంకర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటరెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ జిల్లా ఆఫీసర్ హరికృష్ణ, కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

జాబ్‌మేళా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కళాశాల చైర్మన్

జాబ్‌మేళాకు హాజరైన నిరుద్యోగులు

గోరంట్లలో తిరగబడ్డ తెలుగు డీలర్స్..!!

అరకొర బియ్యం మాకొద్దు బాబోయ్... అంటూ ఆందోళన - ముందే తక్కువ తూకాలు.. ఆ పై బఫర్ పేరుతో భారం కోటా పూర్తి ఇస్తేనే బియ్యం తీసుకెళ్తాం లేదంటే లేదు - స్టోరు బియ్యం - జనానికి పంగ నామాలు -నెల నెలారేషన్ పరేషాన్ - 47 షాపులకు 456 క్వింటాళ్ల బియ్యం కటింగ్ - గోరంట్ల లో సివిల్ సప్లై గోడౌన్ వద్ద ఆందోళనకు దిగిన మండల స్టోర్ డీలర్లు - ఇన్ని క్వింటాళ్లు బియ్యం తక్కువ ఇస్తే జనానికి ఏం చెప్పాలి - బఫర్ పేరుతో ఎఫ్ పి షాప్ డీలర్ లకు వేధింపులు - న్యాయం చేయాలని పౌరసరఫరాల గోదాము ఎదుట డీలర్ల నిరసన తాసిల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్‌కు డీలర్ల వినతి

గోరంట్ల, మార్చి 25 ప్రభాతవార్త

పల్లెల్లో గాని పట్టణంలో గానీ ప్రజలతో మమేకమైన ఒకే ఒక్క పంపిణీ వ్యవస్థ చౌక ధాన్యపు పంపిణీ వ్యవస్థ అయితే ఆ వ్యవస్థలో ప్రజలకు అందించే చౌక బియ్యం సక్రమంగా పంపిణీ జరిగితే ఆ మంచి ఫలితం ప్రభుత్వానికి పార్టీ నాయకులకు ఎంతో మేలు చేస్తుంది, అదే వ్యవస్థ అస్తవ్యస్తమైతే ప్రజల్లో వ్యతిరేకత అక్కడ నుంచి ప్రారంభమవుతుందని ఎంతోమంది రాజకీయ విశ్లేషకులు చర్చించుకునే అంశం.ఇలాంటి సందర్భంలో గత రెండు నెలల కోటాలో భాగంగా గోరంట్ల మండలంలోని 47 ఎఫ్సి షాపుల లో బఫర్ పేరుతో పదుల సంఖ్య క్వింటాళ్ల బియ్యాన్ని ప్రతి డీలర్కు తక్కువ ఇస్తున్నాడంతో ఆ డీలర్లు చేసేది ఏమీ లేక వందలాదిమంది లబ్ధిదారులకు మోసం చేసే పరిస్థితి నెలకొంటుంది. అందరికీ ఇచ్చి న్యాయం చేద్దామంటే బియ్యం ఉండవు మరి లబ్ధిదారులకు ఎలా న్యాయం చేయగలం, బియ్యం లేవు అంటే లబ్ధిదారుల నుంచి వ్యతిరేకత మొదలవుతుంది అధికారులు అడిగితే బియ్యం లేవంటారు ప్రజలు చూస్తే బియ్యం కావాలంటారు ఎలా మా స్టోర్ లను మేము రన్ చేయగలం అంటూ ఒకవైపు ఆవేదనకు మరోవైపు ఆగ్రహాన్ని గురవుతున్నారు గోరంట్ల మండల డీలర్లు. ఇలాంటి సంఘటన మంగళవారం గోరంట్ల మండల కేంద్రంలోని చౌక దాని ఎప్పుడు డిపో గోడౌన్ వద్ద మండల వ్యాప్త డీలర్లు నిరసన వ్యక్తం చేస్తూ పూర్తిస్థాయిలో మా బియ్యం మాకు ఇస్తేనే మా కోటమేం తీసుకెళ్తామని లేదంటే మాకు అవసరం లేదని తెగేసి చెప్పేశారు. బఫర్ పేరుతో రేషన్ డీలర్లకు వేధింపులు తప్పడం లేదు, ఇటు రెవెన్యూ అధికారులు అటు స్టాక్ పాయింట్ అధికారులు నిర్లక్ష్యం కారణంగా గత ప్రభుత్వంలో పనిచేసిన డీలర్లు పెట్టిన బఫర్ స్టాక్ ను కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతనంగా తీసుకున్న డీలర్లకుబఫర్ స్టాక్ తొలగించి నూతన స్టాక్ ఇవ్వకపోవడంతో రేషన్ డీలర్లకు కోత విధిస్తుండడం తో చేసేది లేక మంగళవారం గోరంట్ల పట్టణంలోని పౌరసరఫరాల గోదాం ఎదుట గోరంట్ల మండలంలోని రేషన్ డీలర్లు తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన కార్యక్రమం నిర్వహిం చారు, అయినా స్టాకిస్ట్ లేకపోవడంతో తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి జూనియర్ అసిస్టెంట్ కు వినతిపత్రం సమర్పించారు ఇలా ఉంటే తమకు ఒక్కో రేషన్ డీలర్ కు బఫర్ యధావిధిగా వస్తుండడం వల్ల దాదాపు20 నుండి 50 మంది రేషన్ కార్డుదారులకు రేషన్ సరుకులు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని మేము ఎక్కడ నుండి వారికి రేషన్ బియ్యం ఇవ్వాలని ప్రశ్నించారు, ఇప్పటికే తహసిల్దార్ మరియు స్టాకి క్ అధికారులకు తమ సమస్యలు తెలిపిన స్టేట్ పాలసీ అంటూ తమ చేతుల్లో ఏమీ లేదని తప్పించుకుంటున్నారని రేషన్ బియ్యంలబ్ధిదారులకు ఎలా ఇవ్వాలని వాపోయారు,ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బఫర్ లేకుండా యధావిధిగా తమకు బియ్యం తరలించాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా గోరంట్ల పౌరసరఫరాల గోదాములో రేషన్ డీలర్లకు బియ్యం బస్తాలు తూకాలు వేసి లారీలకు లోడ్ చేయకుండా వచ్చిన బస్తాలను అలాగే డీలర్లకు అన్లోడ్ చేస్తుండడంతో రేషన్ బియ్యం తక్కువ వస్తున్నాయని మేము తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,

గోడౌన్ ముందు నిరసన తెలుపుతున్న డీలర్లు.

రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం.

భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి - రెవెన్యూ అధికారులకు కాలవ సూచన

రాయదుర్గం, మార్చి 25 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గంలో వందలాది మంది రైతులు వారి భూములకు సంభందించి సమస్యలను పరిష్కరించాలని కోరుకుంటున్నట్లు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తరువాత రైతుల్లో పాలనా యంత్రాంగంపై నమ్మకం పెరిగిందని కాలవ పేర్కొన్నారు. అందు వల్లనే ఎన్నో ఏళ్లుగా నానుతున్న భూ వివాదాలు ఇప్పుడు పరిష్కారం కావాలని కోరుకుంటున్నారన్నారు. ఇటీవల ఇల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాజాఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలపై సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజా దర్బార్‌పేరుతో తాను నిర్వహిస్తున్న కార్యక్ర మాల్లో అందిన ఫిర్యాదులపై చర్యల నివేదికలను తనకు ఎప్పటిప్పుడు తెలిపేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఇక నుండి ప్రతి బుధవారం వివిధ మండలాల్లో ఉదయం ప్రజల నుండి మధ్యాహ్నం తమ పార్టీ కార్యకర్తల ఉండి అర్జీలు స్వీకరిస్తామన్నారు. ఎంతో నమ్మకంతో తమవద్ద సమస్యలు చెప్పుకునే ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడానికి ప్రతిఅదికారి కృషి చేయాలన్నారు. మండల డివిన్ స్థాయిలో పరిష్కారమయ్యే వాటిపై సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. అర్హులైన వారికి పొజిషన్ సర్టిఫికేట్లు ఇవ్వాలన్నారు. అలేగే ప్రభుత్వ భూములను సాగుచేసుకుంటున్న వారిలో అర్హులకు పట్టాలు ఇవ్వాల్సి ంటుదన్నారు. ఫిర్యాదుల్లో 70శాతం రెవెన్యూ సమస్యలే ఉంటున్నాయన్నారు. ఈ సమావేశంలో కళ్యాణదుర్గం ఆర్‌డిటి వసంత బాబు, తహసీల్దార్ నాగరాజు, మునివేలు, శ్రీనివాసులు వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు. వీరితో పాటు మున్సిపల్ కీషనర్ దివాకర్ రెడ్డి, డిఇ రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

కార్మికుల భద్రత గాలికి..!

మహిళా కార్మికుల ప్రాణాలతో టెక్స్ పోర్ట్ గార్మెంట్స్ యాజమాన్యం చెలగాటం - అధికారులు పలుమార్లు హెచ్చరించినా పట్టించుకోని వైనం

పరిగి (హిందూపురం టౌన్) మార్చి 25 ప్రభాతవార్త

పరిగి మండలం కాలువపల్లి వద్ద ఉన్న టెక్స్ పోర్ట్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ (నిషా గార్మెంట్స్) లో పనిచేసే మహిళ కార్మికుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. నిబంధనల మేరకు పరిశ్రమలో పనిచేసే మహిళా కార్మికులు పరిశ్రమకు వచ్చేందుకు తిరిగి పని ముగిశాక ఇంటికి వెళ్లేందుకు యాజమాన్యం రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాల్సి ఉంది, నిబంధనలకు విరుద్ధంగా రవాణా సౌకర్యం ఏర్పాటు చేయకుండా మహిళా కార్మికులను ప్రైవేటు ఆటోలలో తరలిస్తూ మహిళా కార్మికుల ప్రాణాలతో యాజమాన్యం చెలగాట మాడుతున్నారు. ముగ్గురు ప్రయాణించే ప్యాసింజర్ ఆటోలో దాదాపు 15 మంది మహిళా కార్మికులను ఎక్కించి ప్రమాదాలకు నిలయంగా మారుస్తున్నారు. మహిళా కార్మికులకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని గతంలో తాహసిల్దార్, సహా సంబంధిత అధికారులు పలుమార్లు హెచ్చరిస్తూ నోటీసులు జారీ చేసినా యజమాన్యం పట్టించుకున్న పాపాన పోలేదు. ఉపాధి కావాలంటే వస్తారు లేకుంటే లేదు అంటూ నిర్లక్ష్య సమాధానాలు ఇస్తూ గార్మెంట్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోంది. ఈ పరిశ్రమలో పనిచేసేది అధిక శాతం మంది మహిళలే పరిశ్రమ యజమాన్యం సరైన రవాణా సౌకర్యం కల్పించాలంటూ ఎవరైనా కార్మికులు ప్రశ్నిస్తే వారిని పని నుంచి తొలగిస్తారని కార్మికులు వెనకాడుతున్నారు, గతంలో ఇదే పరిశ్రమకు చెందిన వాహనం ప్రమాదానికి గురై కార్మికులకు గాయాలు కూడా అయ్యాయి అయినా యజమాన్యంలో చలనం లేదు మహిళా కార్మికులు పొట్టకూటి కోసం ప్రాణాలను చేతిలో పెట్టుకుని పనులకు వెళుతున్నారు ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి పరిశ్రమపై చర్యలు తీసు కుని కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించాలని పలువురు కోరుతున్నారు.

మురుగు నీటి నిల్వ సమస్య - బాధ్యత ఎవరికి?

- జిబిసి ఆరవ డిస్ట్యూటరీ లో కలుస్తున్న నీరు - ప్రజల ఆరోగ్యానికి ముప్పు - అధికారుల సమన్వయ లోపం, ప్రజల్లో అసహనం

విడపనకల్లు, మార్చి 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మురుగు నీటి నిల్వ సమస్య తీవ్రంగా మారింది. గ్రామంలోని మురుగు నీరు జాతీయ రహదారి వెంట ప్రవహించి అంబేద్కర్ కాలనీలో నిల్వ ఉండటం, జిబీసీ ఆరవ డిస్ట్యూటరీ కాలువ లోకి మరియు జాతీయ రహదారి డ్రైన్ల లోకి చేరడం వల్ల పర్యావరణ సమస్యలు మరియు ప్రజా ఆరోగ్య భద్రతకు ముప్పు ఏర్పడుతోంది. ఈ పరిస్థితిపై సంబంధిత అధికారుల మధ్య చర్చ జరగగా, మురుగు నీటి నిర్వహణ బాధ్యత స్థానిక పాలనా సంస్థకే చెందుతుందని జాతీయ రహదారుల శాఖ తాజా లేఖలో స్పష్టం చేసింది.

బాధ్యత ఎవరిది? - అధికారులు పరస్పరం మళ్లించే ధోరణి : బస్టాండ్ నుండి అంబేద్కర్ కాలనీ మీదుగా ప్రవహించే మురుగు నీరు గుంతకల్లు బ్రాంచి ఆరవ డిస్ట్యూటరీ కాలువలో కలుస్తోంది. ఈ కాలువ ద్వారా నీరు పంట పొలాలకు సరఫరా అవుతోంది, అయితే ఇదే నీరు స్థానిక కూలీ లు తాగుతుండటంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం నెలకొంది. స్థానిక అంబేద్కర్ కాలనీ వాసులు మొదటగా పంచాయతీ కార్యదర్శిని సంప్రదించగా, ఇది పంచాయతీ పరిధిలోకి రాదని ఆయన స్పష్టంగా చెప్పారు. ఆపై, సమస్యను రోడ్లుభవనాల శాఖ పరిధిలోకి వచ్చే అంశమని తెలియజేశారు. రోడ్లుభవనాల శాఖను సంప్రదించగా, ఇది జాతీయ రహదారి విభాగం పరిధిలోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ సంక్లిష్టతలో, ఎట్టకేలకు జాతీయ రహదారి శాఖ అనంతపురం డివిజన్ అధికారులు స్పష్టత ఇచ్చారు. వారు ఈ డ్రైన్లు వర్షపు నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు మాత్రమే రూపొందించారని, మురుగు నీటి నిర్వహణ బాధ్యత స్థానిక సంస్థలదే అని తేల్చిచెప్పారు.

ఎట్టకేలకు జాతీయ రహదారి శాఖ స్పష్టత : జాతీయ రహదారుల వెంట నిర్మించిన డ్రైన్లు వర్షపు నీటిని రహదారి నుంచి తొలగించడానికి మాత్రమే ఉద్దేశించినవి.మురుగునీటిని సర్దుబాటు చేయడానికి ఈ డ్రైన్లు రూపకల్పన చేయబడలేదని అవి గ్రామ మురుగు నీటి నిర్వహణ కోసం కాకపోవడంతో, ఇంటి మురుగు నీటిని వీటిలో కలిపితే రహదారి నిర్మాణానికి నష్టం కలగడంతో పాటు, అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. తాజాగా జరిగిన సంయుక్త పరిశీలనలో, గ్రామంలోని అనేక గృహాల మురుగు నీరు నేరుగా రహదారి డ్రైన్ల లోకి వెళ్లుతున్నట్లు గుర్తించారు. ఇది అనధికారికమని, తక్షణమే తొలగించాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. విడపనకల్లు గ్రామం వ్యాప్తంగా జాతీయ రహదారి డ్రైన్లకు అనధికారికంగా కలిపిన మురుగు నీటి కనెక్షన్లను వెంటనే తొలగించేందుకు పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని నిర్దేశించింది.

సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు అవసరం : పరిష్కారం కోసం పంచాయతీ కార్యదర్శికి జాతీయ రహదారుల శాఖ విజ్ఞప్తి చేసింది. గ్రామ స్థాయిలో శోక్‌పిట్స్ లేదా సెప్టిక్ ట్యాంకులు ఏర్పాటు చేయడం ద్వారా మురుగు నీటి నిర్వహణ చేయాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా, స్థానిక సంస్థలు తగిన చర్యలు తీసుకుని ప్రజలకు అవగాహన కల్పించాలి. ఈ సమస్యపై స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించాల్సిన అవసరం ఉంది. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి త్వరగా స్థానిక మురుగు నీటి నిర్వహణకు ప్రత్యామ్నాయాలను శోక్‌పిట్స్, సెప్టిక్ ట్యాంకుల ఏర్పాటు వంటి పరిష్కారాలను వేగంగా అమలు చేయాలని తెలిపింది.

ప్రజల్లో ఆగ్రహం - నిర్లక్ష్య ధోరణిపై విమర్శలు : విభాగాల మధ్య సమన్వయ లోపం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. "మేము సమస్యను పరిష్కరించమని కోరితే, ఒక విభాగం నుంచి మరో విభాగానికి మళ్లిస్తూ, చివరకు మళ్లీ మొదటికి తీసుకొచ్చారు. ఇలాంటి నిర్లక్ష్య ధోరణిని ప్రజలు సహించరని" గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "రోజూ మురుగు నీటి దుర్వాసన, దోమల సమస్య, అనారోగ్య భయం వేధిస్తోంది. కానీ, ఏ అధికారులూ స్పందించడం లేదు. అవసరమైతే, ప్రజా ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని" వారు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత పంచాయతీ, పబ్లిక్ హెల్త్, వ్యవసాయ శాఖలు కలిసి పరిష్కార చర్యలు తీసుకోవాలి. ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే ముందే, మురుగు నీటి ప్రవాహాన్ని నిలిపివేసే ప్రత్యామ్నాయాలను అమలు చేయాలి. ప్రభుత్వం, అధికారులు ఇప్పటికైనా జాగ్రత్తలు తీసుకుని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది.

కాలువలో కలుస్తున్న మురుగు నీరు

అంబేద్కర్ కాలనీ వాసులు వినతి పత్రం అందజేసిన ఫైల్ ఫోటో



నేషనల్ హైవే అధికారులు సెక్రటరీకి పంపిన లేఖ

మాజీ ఎంపిపి కోనా మురళీధర్‌రెడ్డి ఇంటిపై రాళ్లదాడి

- కారు, ఇంటి అద్దాలు ధ్వంసం - పరామర్శించిన జె.సి ప్రభాకర్‌రెడ్డి

గుత్తి, మార్చి 25 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని సాయిబాబా గుడి పక్కన వున్న మాజీ ఎంపిపి కోనా మురళీధర్‌రెడ్డి ఇంటిపై సోమవారం రాత్రి గుర్తుతెలియని అగంతకులు రాళ్లతో దాడికి పాల్పడ్డారు. మద్యం సిండికేట్ వ్యవహారంలో ప్రైవేట్ హోటల్‌లో వైకాపా నేత కోనా మురళీధర్‌రెడ్డి, టిడిపి నాయకుడు జక్కలచెరువు ప్రతాప్ తది తరు లు సమావేశమయ్యారు. ఆర్థిక లావాదేవీల వ్యవహారంలో పరస్ప రం ఘర్షణకు పాల్పడ్డారు.. ఈ నేపథ్యంలో సిఐ వెంకటే శ్వర్లు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. తదుపరి గుర్తుతెలియని వ్యక్తులు కోనా మురళి ఇంటిపై రాళ్లతో దాడికి పాల్పడి ఇంటి అద్దాలను, కారును ధ్వంసం చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని వారిని చెదరగొట్టా రు. సమాచారం అందుకున్న తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి మంగళవారం గుత్తికి చేరుకొని మాజీ ఎంపిపి కోనా మురళీని ఆయన స్వగృహంలో పరామర్శించారు. రాజకీయాలకు అతీతంగా జరిగే వ్యాపార లావాదేవీల్లో వ్యక్తిగతంగా దాడులకు పాల్పడడం సహించబోమని హెచ్చరించారు. తప్పు చేసిన వ్యక్తులు, దాడులకు పాల్పడిన వారు ఖచ్చితంగా క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో పర్యావసనాలు తీవ్రంగా వుంటాయని ఆయన హెచ్చరించారు. ఎలాంటి ఆందోళనకు గురికారాదని తానున్నానంటూ ఆయన అభయం ఇచ్చారు. ఆయన రాకతో పెద్ద ఎత్తున అభిమానులు కోనా ఇంటికి చేరుకున్నారు. ఈ సంఘటనపై మాజీ ఎంపిపి కోనా ముంళీ తన న్యాయ వాదుల ద్వారా సిఐ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశా రు. జక్కలచెరువుకు చెందిన ప్రతాప్‌తో పాటు మరికొందరు తన ఇంటిపై దాడికి పాల్పడి ధ్వంసం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి నుండి తనకు తన కుటుంబానికి హాని వుందని మాజీ ఎంపిపి ఆవేదన వ్యక్తం చేశారు. తగు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు లకు వుందని ఆయన ప్రభాతవార్తతో పేర్కొన్నారు. మాజీ ఎంపిపి కోనా మురళీధర్‌రెడ్డి కుటుం బాన్ని వైకాపా పట్టణ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ కన్వీనర్ హుస్సేన్‌పీరా, తదితర నాయకులు పరామర్శించారు.

జె.సి ప్రభాకర్‌రెడ్డి పరామర్శిస్తున్న దృశ్యం